www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 డిసెంబర్ 2024
సంపుటి :06 సంచిక : 202 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం

- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:
రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు భారతీయ జనతా పార్టీ తరపున పోరాటం చేస్తామని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా 2 లో..

## వాస్తవాలను సమాజం ముందు ఆవిష్కరించాలి

- సీఎం రేవంత్ రెడ్డి



- ఎన్టీఆర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన 37 వ బుక్ ఫెయిర్ సొసైటీ

( రాపర్తి భాస్కర్ గౌడ్)
వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:
ఉద్యమాల పట్ల చరిత్రకారులు వాస్తవాలను రాయకపోతే అసలైన పోరాట యోధులు, ఉద్యమాల్లో అసువులు బాసిన అమరుల గురించి భవిష్యత్తు తరాలకు అసంపూర్తి సమాచారమే అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అందువల్ల వాస్తవాలను సమాజం ముందు ఆవిష్కరించాలంటే కవులు, కళాకారులు తమ కలాలకు పదును పెట్టాలని, తమ గళాలను విప్పాల్సిన అవసరం ఉందని సీఎం నొక్కి



చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ ఏర్పాటు చేసిన 37 వ పుస్తక ప్రదర్శనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తర్వాత బోయి విజయ భారతి వేదికగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ చరిత్ర ఎప్పుడూ గెలిచిన వాళ్లు రాసుకునేదే చరిత్రగా ఆవిష్కృతమవుతోందని, పోరాటాల్లో అసులు బాసిన వాళ్లు, అమరులైన వారి గురించి చరిత్రలో కొంత నిర్లక్ష్యం గురికావడం, కొంత సమాచార లోపం ఉంటుందన్నారు,సాయుధ రైతాంగ పోరాటం, తొలి దశ తెలంగాణ ఉద్యమైనా, మలి దశ తెలంగాణ ఉద్యమమైనా.. ఉద్యమాల్లో సమిధలైన, అమరులైన వారికంటే, రాజకీయంగా ప్రయోజనం పొందిన వారి గురించే ఎక్కువ చర్చ జరుగుతుందని సీఎం 2 లో..

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

హైదరాబాద్,డిసెంబర్19( వెలుతురు):



ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు 2 లో..

## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

హైదరాబాద్,డిసెంబర్ 19 ( వెలుతురు):
తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు 2 లో..

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

- 55 కోట్ల అవినీతిపై ఎసిబి కేసు నమోదు
- ఎ1గా కెటిఆర్, ఎ2గా అర్విండ్ కుమార్ పేర్లు

హైదరాబాద్,డిసెంబర్19( వెలుతురు):
ఎట్టకేలకు కెటిఆర్ మెడకు ఈ కార్ రేసింగ్ అవినీతి ఉచ్చు బిగుసుకుంటోంది. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని డిమాండ్ చేసిన కెటిఆర్‌పై కేసు నమోదు అయ్యింది. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు 2 లో..




## కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

- అదానీకి, మోదీకి వ్యతిరేకంగా మీరు పోరాడుతున్నారు
- తెలంగాణలో అందుకు పూర్తి భిన్నంగా మీ పార్టీ సిఎం చర్యలు
- అదానీ మీకు శత్రువు, రేవంత్‌కు మిత్రుడా?
- అదానీ గ్రూప్‌కు మీ ముఖ్యమంత్రి రెడ్ కార్పెట్ పరిచారు
- తెలంగాణ ప్రజల తరపున రాహుల్‌కు కేటీఆర్ లేఖ

హైదరాబాద్,డిసెంబర్ 19 వెలుతురు:



కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని దీనిపై తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. లేఖలో ఏం చెప్పారంటే..." కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న వైరుధ్య, ద్వంద్వ 2 లో..

## బిఆర్ఎస్ అప్పలకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

- తాము చేసిన అప్పల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి
- అప్పలపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

హైదరాబాద్,డిసెంబర్19( వెలుతురు):
తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై



కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. 2 లో..

## ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి

- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిరూపించుకోవాలి
- ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే చర్చ జరపండి
- చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా
- ఏసీబీ కేసు నమోదుపై కేటీఆర్ స్పందన
- విచారణ పేరిట ప్రభుత్వం అక్రమ కేసులు
- రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే అక్రమ కేసులు
- ప్రభుత్వంపై హరీష్ రావు ఆగ్రహం

2 లో..





## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం


- పరస్పర ఆందోళనలకు దిగిన కాంగ్రెస్, బిజెపి పక్షాలు
- తోపులాటలో ఇద్దరు బిజెపి ఎంపిలకు గాయాలు
- ఇద్దరినీ చికిత్స కోసం ఆస్పత్రికి తరలింపు
- తమను కావాలనే అడ్డుకున్నారని రాహుల్ ఎదురుదాడి

న్యూఢిల్లీ,డిసెంబర్19( వెలుతురు):
పార్లమెంట్ ప్రాంగణంలో గురువారం గందరగోళ వాతావరణం నెలకొంది. పరస్పర తోపులాటల్లో బిజెపి ఎంపిలు ఇద్దరికి గాయాలయ్యాయి. ఆయనను హుటాహుటిని ఆస్పత్రికి 2 లో..

## అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

- మొత్తం 31 వేల కోట్లతో నిర్మాణ పనులు
- ప్రపంచ బ్యాంక్ నుంచి 15వేల కోట్లు మంజూరు
- జల్‌జీవన్ మిషన్ కింద స్వచ్ఛమైన తాగునీరు
- గ్రామకంఠ భూముల సర్వేకు ఫీజుల మినహాయింపు
- జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం
- ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు

అమరావతి,డిసెంబర్19( వెలుతురు):
అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నూతన రాజధానిగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సమర్థతతో ముందుకెళ్లేందుకు సిద్ధమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇప్పటికే మొత్తం 31 వేల కోట్లు రూపాయలు సిద్ధంగా ఉన్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నిధులను ఉపయోగించి రాజధాని నిర్మాణం ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. 'అమరావతికి దేశవ్యాప్తంగా పర్యాటక, వ్యాపార రంగాల్లో కీలకమైన స్థానం ఏర్పడుతుందన్నారు. రాష్ట్రానికి విభిన్నమైన



ప్రాధాన్యతను కలిగిన ఈ రాజధాని నిర్మాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతానికి ఆర్థిక సంబంధిత అనుమతులు, భూముల స్వాధీనం, నిర్మాణ రంగంలోని 12 లో..

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

- చంద్రబాబు పాలనలో ప్రశ్నిస్తే కేసులు
- స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయి
- వైసీపీ కార్యకర్తలెవరూ భయపడొద్దు
- వైసీపీ అధినేత జగన్ విమర్శలు
- పోరుబాటకు సిద్ధం కావాలని పిలుపు

అమరావతి,డిసెంబర్ 19( వెలుతురు):
చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ప్రకటించిన విజన్ 420 కాదని.. మేనిఫెస్టోను ఎగ్గొట్టే ప్రణాళిక కాదని దుయ్యబట్టారు. విజన్ పేరుతో రంగురంగుల కథలు చేస్తున్నారని.. బాబు విజన్ చూస్తే ఆశ్చర్యమేస్తుందని ఎద్దేవా చేశారు. ఉమ్మడి అనంతరపురం జిల్లాలోని నేతలతో సమావేశంలో మాట్లాడిన జగన్%.. ఎన్డీఏ



2 లో..

## రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం



(మొదటి పేజీ తరువాయి..)
భాజపా ఎమ్మెల్యేలు పాయల శంకర్ రామారావు పటేల్, రాకేష్, హరీష్ బాబు గారి తదితరులు ఎడ్ల బండి పై అసెంబ్లీకి వెళ్లారు ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన రైతుల సమస్యలను పరిష్కరించలేక పోయిందని ఆయన అన్నారు రైతుల సమస్యలపై శాసనసభలో చర్చ జరగాలని తమ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు పంట బీమా రైతు భరోసా పథకాల అమలుకు నోచుకోలేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన మేరకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని ఆయన అన్నారు..

## మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు.
పది పరీక్షల టైం టేబుల్ ఇదే..
మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్
మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)
మార్చి 26(బుధవారం) గణితం
మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్)
మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్)
ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్
ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1
ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

## ఈ రేస్ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలి

**హైదరాబాద్,డిసెంబర్ 19( వెలుతురు):**
ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ తనపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ వ్యవహారంపై శాసనసభలో చర్చ పెట్టాలని అన్నారు. సమాధానం చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. 'నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, దైర్యం, ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఉంటే ఫార్ములా ఈ రేస్ వ్యవహారంపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి. ఫార్ములా ఈ రేస్‌లో కుంభకోణం జరిగిందని అంటున్నారు. చర్చ జరిగితే అన్ని విషయాలు క్షుణ్ణంగా వివరిస్తా.' అని కేటీఆర్ స్పష్టం చేశారు. మరోవైపు, మాజీ మంత్రి హరీష్ రావు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని శాసనసభలో ప్రస్తావిస్తూ.. 'మేము ఏదైనా ప్రశ్నిస్తే మమ్మల్ని దబాయించి విచారణ పేరిట రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోంది. ఇదే కదా మీరు చేసేది. రాష్ట్ర ఇమేజ్ కోసం ప్రయత్నిస్తే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టారు.' అని మండిపడ్డారు. అటు, ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సైతం స్పందించారు. రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తోన్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం రాజకీయ అమాయకత్వమే తప్ప మరొకటి కాదని కవిత పేర్కొన్నారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.ఆరు నెలలకే చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర స్థాయిలో వ్యతిరేకత కనిపిస్తోందిని జగన్ వ్యాఖ్యానించారు. ఇంతటి వ్యతిరేకత గతంలో ఏ ప్రభుత్వం మీదా లేదన్నారు. అబద్దాలు చెప్పడం, మోసం చేయడం ధర్మం కాదనేది తన నమ్మకమని జగన్ ఉద్ఘాటించారు. ఐదేళ్ల మన పాలనలో చరిత్రలో ఎప్పుడూ జరగని మార్పులు చేశామని గుర్తు చేశారు. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లా భావించి అమలు చేశామన్నారు. ఆరు నెలల గడవక ముందే చంద్రబాబు చెప్పిన మాటలు మోసాలై కంటికి కనిపిస్తున్నాయని జగన్ దుయ్యబట్టారు. "ఆరోజు నేను ఎన్నికల్లో చెప్పాను. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే అని. చంద్రబాబును నమ్మడం అంటే పులినోట్లో తలపెట్టడమే అని.. ఇవాళ ఆరు నెలల తిరక్క ముందే అదే కనిపిస్తోంది. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒకటే మాట వినిపిస్తోంది. జగన్ పలావు పెట్టాడు. చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు. పలావు, బిర్యానీ రెండూ పోయాయి. ఏమీ లేకుండా చంద్రబాబు రోడ్డు మీద నిలబెట్టాడు అన్న చర్చ నడుస్తోంది" అంటూ జగన్ కామెంట్స్ చేశారు. చంద్రబాబును ఎవరైనా ప్రశ్నిస్తే.. ఆ ప్రశ్నించే స్వరాన్ని అణగ దొక్కుతూ రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌ల మీద స్కామ్‌లు జరుగుతున్నాయని ఆరోపించారు. లిక్కర్, శాండ్ మాఫియా తో పాటు ప్రతి నియోజకవర్గంలోనూ పేకాట క్లబ్బులు నడుస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యమబాట పట్టడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ బిల్లుల మీద ఈనెల 27న ఆందోళనకు పిలుపునిచ్చామని జగన్ చెప్పారు. ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు కూడా విడుదల చేయటం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు త్రైమాసికాలు గడిచిపోయాయని.. అయినా డబ్బులు ఇవ్వటం లేదని ఆక్షేపించారు."ప్రతిపక్షంలో కష్టాలు, కేసులు సహజం. మనకూ తప్పనిసరిగా టైమ్ వస్తుంది. ప్రజలకు తోడుగా, ప్రజల తరపున వారికి అండగా గొంతు విప్పాల్సిన తరుణమిది. అప్పుడే మనం నాయకులుగా ఎదుగుతాం. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయి. కేసులు ఉంటాయి. జైల్లో కూడా పెడతారు. నేను మీ అందరికీ చెబుతున్నాను. కష్టాలు ఎల్లకాలం ఉండవు. కష్టం తర్వాత సుఖం ఉంటుంది. ఏ కష్టం ఎవరికి వచ్చినా నా వైపు చూడండి. నన్ను 16 నెలలు పెట్టారు. ప్రతిపక్షం ఉండదు. అడిగే వాడు ఉండదని నన్ను 16 నెలలు జైల్లో పెట్టారు. మరలా మన టైం వస్తుంది. జమిలి వస్తుందంటున్నారు. దేనికైనా మనం సిద్ధమే. ఎవ్వరూ, ఎక్కడా భయపడొద్దు. దేన్నైనా ఢీకొందాం. మీ అందరికీ జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుంది" అని జగన్ భరోసానిచ్చారు.

## వాస్తవాలను సమాజం ముందు ఆవిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)
రేవంత్ రెడ్డి తెలిపారు,గత పదేళ్లుగా మన కళ్ల ముందున్న చరిత్రలో వాస్తవాలు, అవాస్తవాలు గమనించి కవులు, కళాకారులు తమ కలాలను పదును పెట్టాలని సీఎం సూచించారు,
సమాజం అధునాతన యుగం వైపు, సాంకేతిక పరిజ్ఞానం వైపు వెళుతున్న సందర్భంలో డిజిటల్, సోషల్ మీడియాల వంటి మాధ్యమాల వల్ల ఏది వాస్తవమో, ఏది ఆవాస్తవమో గ్రహించే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. యువతను పుస్తక పఠనంవైపు మళ్లిస్తే వాస్తవాలు తెలుసుకునే వీలుంటుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు,1985 లో సిటీ సెంట్రల్ లైబ్రరీలో చిన్నగా ప్రారంభించిన బుక్ ఫెయిర్ ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో చేపట్టడం, అందులోనూ ఎంతోమంది మేధావులు పాల్గొని వచ్చే తరానికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు,బుక్ ఫెయిర్ నిర్వహకులు ప్రస్తావించిన విషయాలపై ఎంఎల్ సి,ప్రొ. కోదండరాం నివేదిక రూపంలో అందజేస్తే వాటిని పరిశీలించి సామాజిక బాధ్యతగా నిర్ణయం తీసుకుంటామనీ సీఎం తెలిపారు,
కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,పొన్నం ప్రభాకర్ ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకూబ్ ,ఎమ్మెల్సీ కోదండరాం ,జస్టిస్ సుదర్శన్ రెడ్డి ,ప్రొ. రమా మెల్కోటే ,సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి లతో పాటు ఎంతో మంది ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు హాజరయ్యారు.

## ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి..)
ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి..)
అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ళ భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బడ్జెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ.75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ.1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ.7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ.7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బడ్జెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ.2.93 లక్షల కోట్ల బడ్జెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ.35 వేల కోట్ల నుంచి రూ.1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

## పార్లమెంట్ వద్ద గందరగోళ వాతావరణం

(మొదటి పేజీ తరువాయి..)
తరలించారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. అటు అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం కూడా నిరసన చేపట్టారు. ఇరువర్గాల ఆందోళనలతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇందులో భాజపాకు చెందిన ఇద్దరు ఎంపీలు తీవ్రంగా గాయపడ్డారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తోయడం వల్లే వీరు గాయపడ్డారని భాజపా ఆరోపిస్తోంది. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టారు. అదే సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపీలు వచ్చారు. వీరిని లోపలికి వెళ్లకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని భాజపా ఆరోపించింది. ఈ క్రమంలోనే కొంత గందరగోళం చోటుచేసుకుని భాజపా ఎంపీలు ముకేశ్ రాజ్‌పుత్, ప్రతాప్ చంద్ర సారంగి కిందపడి గాయపడ్డారు. వీరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కు ఐసీయూలో చికిత్స అందించారు. మరో ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. వీరి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు స్పందించారు. 'ఇద్దరు ఎంపీల తలలకు దెబ్బలు తగిలాయి. సారంగి తలకు లోతైన గాయం కావడంతో తీవ్ర రక్తస్రావం జరిగింది. తలకు కుట్లు వేశాం. ముకేశ్ రాజ్‌పుత్ స్పృహ కోల్పోయిన స్థితిలో వచ్చారు. వైద్యం అందించాక ఆయన కోలుకుని స్పృహలోకి వచ్చారు' అని వైద్యులు వెల్లడించారు. వీరిని పలువురు కేంద్రమంత్రులు, తెదేపా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తదితరులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ప్రధాని మోదీ ఫోన్లో పరామర్శించారు.
వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి తీసుకెళ్లే సమయంలో ఎంపీ ప్రతాప్ సారంగి మీడియాతో మాట్లాడుతూ.. 'నేను మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి నాపై పడటంతో నేను కిందపడ్డాను' అని ఆరోపించారు. ఈ ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని భాజపా యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. 'జరిగిందంతా మీ కెమెరాల్లో కనబడి ఉండొచ్చు. నేను పార్లమెంట్ లోపలికి వెళ్తుండగా భాజపా ఎంపీలు నన్ను అడ్డుకొనే ప్రయత్నం చేశారు. తోసేశారు. బెదిరించారు. మల్లికార్జున్ ఖర్గేను కూడా నెట్టేశారు. మాకు లోపలికి వెళ్లే హక్కు ఉంది. కానీ, వారు అడ్డుకుంటున్నారు. ఇక్కడ ప్రధాన సమస్య ఏంటంటే.. రాజ్యాంగంపై వారు దాడి చేస్తున్నారు. అంబేడ్కర్‌ను అవమానించారు' అని రాహుల్ దుయ్యబట్టారు. భాజపా ఎంపీలే తమను అడ్డుకున్నారని ఆరోపిస్తూ అందుకు సంబంధించిన వీడియోను కాంగెస్ 'ఎక్స్'లో షేర్ చేసింది. అంతేగాక, ప్రస్తుత వ్యవహారంపై స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ రాశారు. 'ఆందోళన సమయంలో భాజపా ఎంపీలు నన్ను నెట్టేశారు. దాంతో నా మోకాలికి గాయమైంది' అని తెలిపారు. తోపులాట ఘటనపై విచారణ జరపాలని లేఖలో పేర్కొన్నారు. ఈ పరిణామాల వేళ పార్లమెంట్ ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి.

## కెటిఆర్ మెడకు ఈ -కార్ రేసింగ్

(మొదటి పేజీ తరువాయి..)
వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు. ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది. ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్స్ట్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నె÷-లకెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. 'అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా' అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై ఎసిబి ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే ముమ్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు. 2023, ఫిబ్రవరి 11న ఎంతో ప్రతిష్టాత్మకంగా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హుస్సేన్ సాగర్ చుట్టూ దాదాపు 2.8 కిలోమీటర్ల ఈ కార్ రేసింగ్ పెట్టింది. అయితే ఈ కార్ రేసింగ్ వ్యవహారినికి సంబంధించి దాదాపు రూ.55 కోట్ల వరకు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్ అనుమతి లేకుండానే విదేశీ కంపెనీకి నిధులు విడుదలయ్యాయి. అయితే రూ.55 కోట్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని, నిధుల దుర్వినియోగం జరిగాయని ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. ఈ నిధుల గోల్‌మాల్‌పై విచారణకు సర్కార్ ఆదేశించింది. ఆర్థికశాఖ అనుమతులకు సంబంధించి ఎక్కడా రికార్డ్స్‌లో లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. విదేశీ కంపెనీలకు ఇంత భారీ మొత్తాన్ని ఎలాంటి అనుమతులు లేకండా ఏ విధంగా అప్పగించారని దానిపై స్పష్టత లేకుండాపోయింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

## అమెరికాలో బర్డ్ ఫ్లూ కలకలం..

### కాలిఫోర్నియాలో ఎమర్జెన్సీ విధింపు

**కాలిఫోర్నియా,డిసెంబర్ 19( వెలుతురు):**
అమెరికాలోని కాలిఫోర్నియాలో బర్డ్ ఫ్లూ (హెచ్5ఎన్1) కలకలం రేపుతోంది. 34 మంది ఈ వైరస్ బారిన పడడంతో రాష్ట్రంలో ఎమర్జెన్సీ విధిస్తూ గవర్నర్ గవిన్ న్యూసమ్ ఆదేశాలు జారీ చేశారు. వైరస్ వ్యాప్తిని అరికట్టే చర్యలు తీసుకుంటున్నట్టు గవర్నర్ తెలిపారు. దక్షిణ కాలిఫోర్నియాలోని ఓ డెయిరీ ఫాంలోని ఆవుల్లో ఈ వైరస్‌ను గుర్తించారు. వైరస్ ఒక వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సంక్రమించిన ఆధారాలు లభించలేదని గవర్నర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఈ వైరస్ బారినపడిన వారందరూ ఆ డెయిరీ ఫాంలో పనిచేసినవారు, అక్కడికి దగ్గర్లో ఉన్నవారేనని వివరించారు. ఈ వైరస్ వల్ల సాధారణ ప్రజలకు ఎలాంటి ముప్పు లేదని అమెరికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.

## కాంగ్రెస్ పార్టీవి ద్వంద్వ ప్రమాణాలు

ప్రమాణాలకు సమాధానాలు కోరాలని తెలంగాణ ప్రజల తరపున నేను లేఖ రాస్తున్నారు. గౌతమ్ అదానీకి, ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మీరు, మీ పార్టీ నేతలు దేశ వ్యాప్తంగా పోరాడుతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నట్టు కథనాలు వస్తున్నాయి. గౌతమ్ అదానీ, కేంద్రప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఏఐసీసీ పిలుపు మేరకు డిసెంబర్ 18న తెలంగాణ పీసీసీ 'చలో రాజ్ భవన్' కార్యక్రమం చేపట్టింది. అదానీకి వ్యతిరేకంగా యుద్ధం అని పార్టీ పిలుపు ఇస్తుంటే తెలంగాణలో మీ ముఖ్యమంత్రి అదానీ గ్రూప్‌కు రెడ్ కార్పెట్ పరిచారు. గౌతమ్ అదానీని రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికడమే కాకుండా అదానీ గ్రూప్‌కు పెట్టుబడులు, ప్రాజెక్టులకు ప్రక్రియను సులభతరం చేశారు. గత జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకున్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నంలో, విద్యుత్ బిల్లుల వసూలు ప్రాజెక్టును అదానీకి అప్పగించాలని యోచిస్తున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇది మీ పార్టీ నిబద్ధతను ప్రశ్నిస్తోంది. మీ పార్టీ క్రోనీ క్యాపిటలిజానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుంటే వంత్ రెడ్డి భారీ విరాళాన్ని ఎందుకు స్వీకరించారు. గౌతమ్ అదానీ నుంచి 100 కోట్లు తీసుకోవడం క్విడ్ ప్రోకో కాదా? ఈ అపవిత్ర ఒప్పందాన్ని %దీ=హా% బహిర్గతం చేసిన తర్వాతే ఆ విరాళాన్ని రేవంత్ తిరిగి ఇచ్చేశారు. సీక్రెట్‌గా తీసుకోవడం దొరికినప్పుడే వాటిని ఇచ్చేయడం, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఇదేనా? ఇది అంతటితో ఆగలేదు. క్యాబినెట్ మంత్రులైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాద్‌లో భూముల ఒప్పందాలను ఖరారు చేసేందుకు అదానీ గ్రూప్ ప్రతినిధులను స్టార్ హోటళ్లలో కలిశారు. ఈ బ్యాక్‌రూమ్ డీలింగ్‌లు మీ పబ్లిక్ స్టంట్‌లకు విరుద్ధంగా ఉంటోంది. ఒకవైపు మీరు అదానీని అవినీతికి చిహ్నంగా చూపించి, ఆయనను మోడీ 'క్రోనీ క్యాపిటలిస్ట్' అని అంటున్నారు. మరోవైపు అదే అదానీని తెలంగాణలోని మీ ముఖ్యమంత్రి, మంత్రులు కౌగిలించుకుంటున్నారు. ఈ ద్వంద్వ ప్రమాణం, నిజంగా అదానీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతోందా లేదా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందాఅనే అనుమానం కలుగుతుంది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నారా లేక బీజేపీకి, దాని కార్పొరేట్ మిత్రులకు ప్రాక్సీగా వ్యవహరిస్తున్నారా? తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. తెలంగాణ, దేశ ప్రజలు గమనిస్తున్నారు. మీరు వచ్చి మీ వైఖరిని స్పష్టం చేయాల్సిన సమయం ఇదే.అదానీతో 'దోస్తీ'పై మీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తారా లేదా ఆయన స్వార్థ ప్రయోజనాల కోసం మౌనంగా ఉంటారా? దీన్ని తెలంగాణ ప్రజలు ఇక సహించరు. అని కేటీఆర్ రాసుకొచ్చారు.

# మూసీ ప్రాజెక్టు పై ప్రభుత్వం దాగుడు మూతలు ఆడుతోంది

## - కవిత




( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:**
ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వడంతో ప్రపంచ బ్యాంకు కోరినట్లు ప్రభుత్వం చెప్పడం బీఆర్ఎస్ పార్టీ విజయమని బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ సి కవిత అన్నారు. ఆమె గురువారం మండలిలో మాట్లాడుతూ మూసీ సుందరీకరణ ప్రాజెక్టుపై వివరాలను దాచే ప్రయత్నం చేయడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు,చిన్న భాగానికే రూ 4100 కోట్ల రుణాన్ని ప్రపంచ బ్యాంకు అడిగామని ప్రభుత్వం అంటున్నదని మరి చిన్న భాగానికే ఇంత వ్యయం అవుతే మరి మొత్తం ప్రాజెక్టు వ్యయం ఎంతా ? అని కవిత ప్రశ్నించారు,రియల్ ఎస్టేట్ అభివృద్ధే లక్ష్యం అని పీఆర్ ను బట్టి అర్థమవుతోందని ఆమె పేర్కొన్నారు,డబ్బులు సంపాదించే అంశాలను పీఆర్ లో ప్రభుత్వం ప్రస్తావించిందని మురుగునీటి ప్రాజెక్టుకు మాత్రమే ప్రపంచ బ్యాంకును రుణం అడిగామని మంత్రి శ్రీధర్ బాబు అంటున్నారని కానీ పీఆర్ లో మాత్రం రియల్ ఎస్టేట్ చేస్తామని, గొప్ప మాల్స్ కడుతామని, వ్యాపారం చేస్తామని పేర్కొన్నారని కవిత తెలిపారు,పేదల భూములు లాక్కొని పెద్దలకు పంచేదే మూసీ ప్రాజెక్టు అంటూ కవిత విమర్శించారు,బీఆర్ఎస్ పార్టీ చేసిన పోరాటం వల్ల ప్రభుత్వం ప్రజలకు వాస్తవాలు చెప్పిందని ఇన్ని రోజులు దాడిపెట్టిన విషయాలు బీఆర్ఎస్ పార్టీ వల్ల వెలుగులోకి వచ్చాయని ఆమె ఆరోపించారు, మూసీ ప్రాజెక్టుపై ఇంత కాలం ప్రజలను ప్రభుత్వం మభ్యపెట్టిందని కవిత విమర్శించారు,

# ధైర్యం ఉంటే అసెంబ్లీ లో ఫార్ములా ఈ రేస్ పై చర్చ పెట్టండి

## - కేటీఆర్



( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:**
కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలన్న ధైర్యం ఉంటే ఫార్ములా – ఈ రేసింగ్ పై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు, అసెంబ్లీ లో కేటీఆర్ మాట్లాడారు, ఫార్ములా ఈ రేస్ లో చర్చ ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు, ఫార్ములా ఈ రేస్ లో తెలంగాణ రాష్ట్రం ఇమేజ్ పెరిగిందని అలాగే రాష్ట్ర అభివృద్ధికి నిధులు వచ్చా అని కేటీఆర్ పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ కేసులను ప్రభుత్వం ఎందుకు ముందుకు తీసుకెళ్తుందని ప్రశ్నించారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పక్ష పార్టీలపై దాడులు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు,

# చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం



**మేడిపల్లి, డిసెంబర్ 19 వెలుతురు:**
ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో గురువారం ఆమే మాట్లాడుతు డిపో పరిధిలోని పలు రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు ప్రయాణికుల సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమాన్ని ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులు శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల మధ్య డిపో మేనేజర్ సెల్ నెంబర్ 78930 88433 నెంబర్ సంప్రదించాలని ఆమె కోరారు.

# ప్రపంచంలో టాప్ సీఈఓలు భారతీయులే

## - మంత్రి ప్రభాకర్

- నెహ్రూ ఆలోచనల రూపమే ఐఐటీ, ఐఐఎం లు
- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం
- విద్యా వ్యవస్థ పతనం- అద్దె భవనాల్లో విద్యాలయాలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:**
స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు అనేక కార్యక్రమాలు తీసుకొచ్చింది,నెహ్రూ ఆలోచనలకు అనుగుణంగా ప్రపంచంలో టాప్ సీఈఓ లో భారతీయులు ఉన్నారంటే ఐఐటి ఐఐఎం లాంటివి స్థాపించడమేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,(విద్య వ్యవస్థ అందరికీ అందుబాటులో ఉండాలనే గురుకుల పాఠశాలను తీసుకురావడం జరిగిందన్నారు, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థ మారుతుందని. విద్యార్థి నాయకుడు గా విద్యా వ్యవస్థ పై అవగాహన ఉందని మంత్రి ప్రభాకర్ అన్నారు,పెద్దల సభ ద్వారా గత 10 సంవత్సరాలుగా చేయని కార్యక్రమాలు చేస్తున్నామని మంత్రి తెలిపారు, ప్రతిపక్ష నిర్మాణాత్మక సలహాలు ఇవ్వవచ్చు అని ఆయన తెలిపారు,గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రులకు మార్గదర్శకత్వం ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు, తెలంగాణ లో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థను అనేక మార్పులు చేస్తున్నామని మంత్రి ప్రభాకర్ అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా 1100 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని మంత్రి పేర్కొన్నారు,విద్యుత్ చార్జీలు ప్రభుత్వమే చెల్లిస్తుంది.డ్రింకింగ్ వాటర్ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంద ని చెప్పారు,అధ్యాపకుల అసహనాన్ని తొలగించడానికి చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ లు ఇచ్చాం..బదిలీలు చేపట్టామన్నారు,ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,14 సంవత్సరాలుగా మోడల్ స్కూల్ లో ట్రాన్స్ఫర్ లు లేవు.కానీ వారి బదిలీలు చేపట్టామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,దసరా సెలవుల అనంతరం గురుకులాలు తాళాలు వేస్తే అద్దెలు చెల్లించి ప్రారంభించ మని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.గురుకులాలు పెంచారు. కానీ సొంత భవనాలు నిర్మించలేదని మంత్రి ప్రభాకర్ వివరించారు,

# ఫార్ములా ఈ కారు రేస్ లో కేటీఆర్ పై నాన్ బెయిలబుల్ కేసులు

## - కేటీఆర్ తో పాటు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి లపై కేసు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పై 4 నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదైంది. దీంతో రాష్ట్ర రాజకీయంలో తీవ్ర పరిణామాలు చోటు చేసుకున్నాయి, తాజాగా హైదరాబాద్ లో జరిగిన ఫార్ములా – ఈ కారు రేస్ లో జరిగిన అవక తవక పై ఏసీబీ అధికారులు కేటీఆర్ తో పాటు అరవింద్ కుమార్,బీఎల్ఎన్ రెడ్డి ల పైన కేసులు నమోదయ్యాయి,కాగా ఫార్ములా ఈ రేస్ లో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని ఏసీబీ అధికారులు ఆరోపిస్తున్నారు, ఫార్మాలా ఈ కారు రేస్ లో నిధుల దుర్వినియోగం జరిగిందని ప్రభుత్వం ఆరోపించింది, అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు చేయాలని అనుమతిని రాష్ట్ర గవర్నర్ ను కోరగా ఆయన అనుమతి ఇవ్వడం తో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారీ వెంటనే ఏసీబీ విచారణకు ఆదేశించింది, దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు, ఫార్ములా ఈ కారు రేస్ లో అవక తవకలు జరిగాయని ఆరోపిస్తూ కేటీఆర్ తో పాటు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి లపై కేసులను నమోదు చేశారు, అయితే ఫార్ములా ఈ కారు రేస్ కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన నాన్ బెయిలబుల్ సెక్షన్లు 13(1)ఏ,13(2) పీసీ ఆక్ట్ ,409,120 బీ సెక్షన్ కింద కేసులు నమోదయ్యాయి, అయితే ఈ కేసులో నేరం రుజువైతే కేటీఆర్ తో పాటు అరవింద్ కుమార్, బీఎల్ఆన్ రెడ్డి లకు సంవత్సరమనుంచి 7 సంవత్సరాల జైలుశిక్ష పడే అవకాశాలు ఉన్నాయని అధికారులతో పాటు న్యాయ నిపుణులు చెబుతున్నారు, ఫార్ములా ఈ కారు రేస్ కేసు లో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి, దీంతో ఈ కేసు దర్యాప్తు విషయమై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా తీవ్ర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి,



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి డిసెంబర్ 19 వెలుతురు:**
కూకట్ పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మూసాపేట ఆంజనేయ నగర్ సర్కిల్ , వసంతనగర్ గోకుల్ చౌరస్తా నుంచి వసంత విహార్ వరకు రెండు ఫ్లై ఓవర్ లను నిర్మించాలని కోరారు. అలాగే క్రీడాకారులకు అనువుగా స్టేడియం నిర్మాణం కోసం హుడా ట్రక్ పార్క్ స్థలాన్ని కేటాయించి క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు అనువైన వసతులు కల్పించాలని ఎమ్మెల్యే కృష్ణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాని అందజేశారు. ఎమ్మెల్యే వినతి పై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు కృష్ణారావు పేర్కొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

## రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 19:**
అంబేద్కర్ ను అవమాన పరిచిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను వెంటనే భర్తరఫ్ చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు, రాష్ట్ర వ్యాప్తంగా అమిత్ షా మీద ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయాలని ప్రభక్ డిమాండ్ చేశారు, జాయింట్ పార్లమెంట్ కమిటీ మీద బీఆర్ ఎస్ పార్టీ స్టాండ్ ఎమిటి అని ఆయన ప్రశ్నించారు,రాజ్యసభ లో ఉన్న మీ ఎంపి లకు ఏం నిర్దేశ్యం చేశారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని మంత్రి ప్రభాకర్ డిమాండ్ చేశారు, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను బీజేపీ అవమాన పరిస్తే బీఆర్ ఎస్ పార్టీ ఎందుకు మౌనంగా ఉంటుందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు,దానిపైన ప్రతిపక్ష పార్టీగా సభలో తీర్మానం ప్రవేశపెట్టి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి అరెస్టు చేసి జైల్లో పెట్టాలి అనే మాట ఎందుకు చెప్పడం లేదని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు, డా,, బాబా సాహెబ్ అంబేద్కర్ మీద మాట్లాడిన అమిత్ షా పై తెలంగాణ వ్యాప్తంగా దళిత



సంఘాలు పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేస్తాయని తెలిపారు, అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా. దేవుడిని మొక్కితే ముక్తి దొరుకుతుంది అనే విధంగా జాతిని అవమానపరిచ్చినట్టే అని అన్నారు, బీజేపీ స్టాండ్ అంబేద్కర్ పై ఏముందో కిషన్ రెడ్డి ,బండి సంజయ్ మనస్మృత వాదులు చెప్పాలని మంత్రి ప్రభాకర్ తెలిపారు, బీఆర్ ఎస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యల పై స్పందించాలన్నారు,ముఖ్యమంత్రి చెప్పినట్టు ఆధాని పై మీ స్టాండ్ చెప్పాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

### ఢిల్లీ లో దోస్తీ గల్లీలో కుస్తీ ..

బీజేపీ ఆదని కి మధ్య ఉన్న స్నేహం పై జేపీసీ వేయాలని చెప్పామన్నారు బీఆర్ ఎస్ పార్టీ స్టాండ్ ఎంటి. సభ లో అమిత్ షా అంబేద్కర్ మీద ఆరోపణలు చేస్తే బీఆర్ ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని పొన్నం ప్రశ్నించారు,బీజేపీ కి స్వాతంత్ర్య నిర్మాణం లో పాత్ర లేదు ,ఇంగ్లీష్ వాళ్ళకి తావేదారులుగా పని చేసిన పార్టీ అని ఆయన విమర్శించారు, మీకు స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర కూడా లేదని ఆయన పేర్కొన్నారు, రాజ్యాంగ నిర్మాణంలో వారి పాత్ర లేదు.బి ఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రాయడంలో ఆయన జ్ఞాన సంపద తో ఆయనకు అవకాశం వచ్చిందని ప్రభాకర్ తెలిపారు, డా,, బి ఆర్ అంబేద్కర్ మాట ప్యాషన్ అయిందని అనడం తప్పు కాదా..? అంటూ మంత్రి పొన్నం అన్నారు,బీజేపీ మీ స్టాండ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు, ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు,

# కరీంనగర్ వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి

- వాళ్లది రెక్కాడితే డొక్కాడని పరిస్థితి
- వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి
- కరీంనగర్ సీపీ, మున్సిపల్ కమిషనర్లను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 19:**
కరీంనగర్ లో వీధి వ్యాపారులను వేధిస్తున్నారని పేర్కొంటూ గురువారం రోజున పెద్ద ఎత్తున వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీబిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీదుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకొచ్చారు. "వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు. ఫైన్ల పేరుతో వేధించకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా దృక్పథంతో వ్యవహరించి వాళ్లతో సామరస్యపూర్వకంగా మెలగండి"అని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని కోరారు.



# సంపాదకీయం..


## కేంద్రంగా రాజకీయ దుమారం

అంబేడ్కర్ గ్రవర్ణ పార్టీగా, రాజ్యంగం అంటే గౌరవం లేని పార్టీగా ముద్రపడిన భారతీయ జనతా పార్టీ రంగు ఎట్టకేలకు బయటపెట్టుకుంది. పార్లమెంట్ సాక్షిగా సాక్షాత్తు హోం మంత్రి అమిత్ షా ఆరెస్సెస్ ప్రతినిధిగా మారిపోయారు. అంటూ ప్రతిపక్షాలు మాటల తూటాలను సంధిస్తున్నాయి. అంబేడ్కర్‌ను ప్రస్తావిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాజ్యాంగ వజ్రోత్సవాలపై రాజ్యసభలో రెండు రోజుల చర్చకు మంగళవారం ఆయన బదులిచ్చారు. ఆ సందర్భంగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ అంబేడ్కర్ ప్రస్తావన తెచ్చారు. ‘అంబేడ్కర్, అంబేడ్కర్ అనడం వాళ్లకు ఇప్పుడో ఫ్యాషనైపోయింది. అన్నిసార్లు దైవనామ స్మరణ చేస్తే కనీసం ఏడు జన్మల దాకా స్వర్గమన్నా దక్కేది‘ అంటూ ఎద్దేవా చేశారు. అంబేడ్కర్‌ను పదేపదే అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు అంబేడ్కర్ పేరును ఓటుబ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారు. అంటూ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. అయితే అమిత్ షా చేసిన 'అంబేడ్కర్ – దైవ నామస్మరణ' పోలిక తీవ్ర విమర్శలకు దారితీసింది. బుధవారం జాతీయ రాజకీయాలు వాటిచుట్టే తిరిగాయి. దీనిని కాంగ్రెస్ అవకాశంగా మార్చుకుంది. రాజ్యాంగ నిర్మాతనే గాక దేశంలోని దళితులందరినీ అమిత్ షా తీవ్రంగా అవమానించారని కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ మండిపడ్డాయి. ఆయన తక్షణం బహిరంగంగానూ, పార్లమెంటులోనూ క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఓ అడుగు ముందుకేసి, షా తక్షణం రాజీనామా చేయాల్సిందే. లేదంటే ప్రధాని మోదీయే ఆయన్ను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేడ్కర్ పట్ల మోడీ ఏమాత్రం గౌరవమున్నా బుధవారం అర్ధరాత్రిలోపు ఈ పని చేయాలి అంటూ అల్టిమేటం జారీ చేశారు. అయితే, అందుకు భిన్నంగా ప్రధాని మోడీ తన ట్వీట్లలో హోం మంత్రిని వెనకేసుకొచ్చారు. ఎప్పటిలాగే కాంగ్రెస్ మీద మండిపడ్డారు. బీజేపీ అహంభావ ధోరణికి, అంబేడ్కర్‌పై వారికున్న ద్వేషానికి అమిత్ షా వ్యాఖ్యలు అద్దం పట్టాయని ఖర్గే మండిపడ్డారు. అంబేడ్కర్‌కు, రాజ్యాంగానికి ఏమాత్రం గౌరవం ఇవ్వొద్దని మనుస్మృతి సిద్ధాంతాన్ని ఆచరించే బీజేపీ, ఆరెస్సెస్ నిర్ణయించుకున్నాయని ఆరోపించారు. మనుస్మృతికి చోటివ్వలేదంటూ రాజ్యాంగ ప్రతిని, అంబేడ్కర్ దిష్టి బొమ్మలను తగలబెట్టిన చరిత్ర బీజేపీది అని ఆరోపించారు. ఉభయ సభలు వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో విపక్షాలన్నీ అమిత్ షా వ్యాఖ్యలపై ఆందోళనకు దిగాయి. నేతలంతా నల్లజెండాలు, ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు తృణమూల్, ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, శివసేన (యూబీటీ), వామపక్షాల నేతలు పాల్గొన్నారు. అమిత్ షా ఇలాగే మాట్లాడితే దేశమంతటా అగ్గి రాజుకుంటుందని ఖర్గే హెచ్చరించారు. కాగా, అమిషా వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది కాంగ్రెస్. అన్ని రాష్ట్రాలు, జిల్లాల్లోని తమ పార్టీ ప్రధాన కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టింది. మరోవైపు, తన వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వక్రీకరించాయని అమిత్ షా వివరణ ఇచ్చారు. అయితే ఇలాంటి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ చేసి ఉంటే బీజేపీ నేతలు ఏ రేంజ్ లో రాజకీయ దుమారం లేపేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పటికీ రాహుల్ గాంధీ ఏ మాట్లాడినా అందులోంచి ఏదో ఒక మాటను పట్టుకుని నానా యాగీ చేసిన చరిత్ర బీజేపీ కి లేదా? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమిత్ షా వ్యాఖ్యలను వక్రీకరించిందే అనుకుందాం..ఇలాంటి రాజకీయాలు మొదలు పెట్టిందే బీజేపే అంటే కాదనగలమా? కనుక, ఏ రాజకీయ పార్టీ అయినా ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టే అవకాశం కోసమే చూస్తుంది. ఇప్పుడు విపక్షాలు అదే పని చేస్తున్నాయి. అంబేడ్కర్ విషయంలో గతంలో నెహ్రూ హయాంలో ఏం జరిగిందో ఈ తరానికి తెలియకపోవచ్చు. కానీ ప్రజలకు ఇప్పుడు జరుగుతున్నది మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. దీనిని బీజేపీ పెద్దలు గుర్తించాలి. ఏదేమైనా సున్నితమైన అంశంపై మాట్లాడే సందర్భంలో కేంద్రం హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. సాధారణంగా విపక్షాల విమర్శలు, ఆరోపణలను ప్రధానీ, హోం మంత్రి ఏ మాత్రం పట్టించుకోరనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. మణిపూర్ అల్లర్ల పైనే ప్రధాని చాలా కాలం వరకు స్పందించలేదు. మొక్కుడి స్టేట్ మెంట్ ఇచ్చి సరిపెట్టారు. అలాంటి మోడీ కూడా ఇప్పుడు స్పందించాల్సి వచ్చింది. ఇక అమిత్ షా ఏకంగా మీడియా ముందుకు వచ్చి స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. దీనిని బట్టి విషయం ఎంత సున్నితమైనదో అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే విషయం రాజ్యాంగ రచయిత కు సంబంధించినది కాబట్టి. దేశంలోని వర్గాలు పూజ్యనీయులుగా చూడాల్సిన వ్యక్తి. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఇదే ఎజెండా. అంబేడ్కర్ ను అమిత్ షా అవమానించారని చెప్పి విమర్శలు చేయడం. దళిత నేతలతో ఉద్యమాలు చేయించడం. అయినా అమిత్ షా వంటి నేతకు అంబేడ్కర్ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే రాజకీయం ఎలా ఉంటుందో తెలియదా.. తెలిసి కూడా మాట్లాడతారా?.

# భూభారతి

## ధరణి కంటే భూభారతి ఏ విధంగా గ్రేట్?

## రైతుల భూ సమస్యలన్నీ తీరుస్తుందా?.




### ప్రధానాంశాలు

- 2020 చట్టంలోని తప్పులను అధ్యయనం చేసి, భూ-భారతి ద్వారా సరిదిద్దడం.
- పార్టు-బీలోని 18 లక్షల ఎకరాల సమస్యకు పరిష్కారం గ్రామీణప్రాంతాల్లో ఆబాదీ/గ్రామకంఠం సమస్యలకు పరిష్కారం కనుగొనడం. రాబోయే రోజుల్లో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం
- రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు దొర్లితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు.
- వారసత్వం.. వంశపారంపర్య భూములు..
- సేల్ డీడ్, వారసత్వం .. కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ అధికారాలు ఆర్డీవో.
- సాదా బైనామా .. : 2020 నవంబరు 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం
- భూధార్ : దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ తరహాలో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నంబర్ .
- జమాబందీ, గ్రామ రెవెన్యూ రికార్డులు : 2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధానం కొనసాగింపు. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారి నియామకం.
- ల్యాండ్ ట్రిబ్యునల్స్ : భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ళ కోసం లాండ్ ట్రిబ్యునళ్ల ఏర్పాటు. అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై నిర్ణయం.
- సీసీఎల్ఏ ద్వారా రివిజన్ : ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్ ను ఈ చట్టంలో పొందుపరుస్తున్నాం.

తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ – భూభారతి చట్టాన్ని రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం అసెంబ్లీలో భూభారతి బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని అన్నారు. ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని అరేబియా సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించి, తమను గెలిపించారని చెప్పారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతికి రూపకల్పన చేశామని వివరించారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రజాప్రతినిధులతోపాటు మేధావులు, కవులు, విశ్రాంత అధికారులు, ప్రజల సలహాలు సూచనలు.

ఈ చట్టం హక్కుల రికార్డులో నమోదులను సరిదిద్దడానికి పరిష్కార యంత్రాంగాన్ని అందిస్తుంది మరియు వివిధ స్థాయిలలో అప్పీల్ మెకానిజంను సృష్టిస్తుంది. డిజిటల్ సంతకం చేయని 18.26 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పార్ట్-బిలోకి ప్రవేశించిన భూమిపై న్యాయనిర్ణేత కోసం ఇది నిబంధనను కలిగి ఉంది.

రీ-సర్వే తర్వాత కొత్త హక్కు రికార్డును తయారు చేయడం మరియు ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఇప్పటికే ఉన్న రికార్డులను నవీకరించడం కోసం ఒక ముఖ్యమైన నిబంధన చట్టంలో పొందుపరచబడింది, వారి భూ రికార్డులలో అనేక తప్పులు ఉన్నాయని ఫిర్యాదు చేసిన అనేక మంది భూ యజమానులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. శాసన సభ ఒకసారి ఆమోదించిన చట్టం, హక్కుల రికార్డు ప్రక్రియను క్రమబద్ధీకరించడంతోపాటు అబాది మరియు వ్యవసాయేతర భూములకు సంబంధించి రికార్డు సృష్టించడం కూడా ఊహించింది.

గతంలో 9 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చిన సాదాబైనామాలు, సాదా కాగితాలపై భూ లావాదేవీలను క్రమబద్ధీకరించాలని చట్టంలో పేర్కొన్నారు. హక్కుల రికార్డును నిర్వహించడానికి యూజర్ ఫ్రెండ్లీ మరియు అవాంతరాలు లేని ఆన్‌లైన్ పోర్టల్‌ను రూపొందించడంతో పాటు, కొత్త చట్టం ప్రభుత్వ భూములను రక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

భూమిపై తెలంగాణ హక్కులు మరియు పట్టాదార్ పాస్‌బుక్‌ల చట్టం 2020 గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఉన్నప్పటికీ గణనీయమైన సంఖ్యలో వారి పాస్‌బుక్ కమ్ టైటిల్ డీడ్‌లను అందుకోకపోవడంతో అనేక సమస్యలను భూ యజమానులకు కలిగింది. మునుపటి చట్టంలో రైతులు తమ ఫిర్యాదుల పరిష్కారం కోసం న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిష్కార యంత్రాంగాన్ని పొందుపరచలేదు.

అంతేకాకుండా, డ్రోన్ టెక్నాలజీ ద్వారా భూమి పొట్లాలను మ్యాపింగ్ చేయడం ద్వారా మరియు గ్రామాల్లోని గృహ యజమానులకు చట్టబద్ధమైన యాజమాన్య కార్డులను అందించడం ద్వారా ఆస్తిపై స్పష్టమైన యాజమాన్యాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని ఆబాది మరియు వ్యవసాయేతర భూములపై ??హక్కులు నమోదు చేయడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తి సంబంధిత వివాదాలు తగ్గుతాయని, పౌరులు తమ ఆస్తిని రుణాలు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునేలా చేయడం ద్వారా వారికి ఆర్థిక స్థిరత్వాన్ని తెస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

ప్రభుత్వం ఏ విధంగా రైతులకు న్యాయం చేస్తున్న ఈ చట్టం వల్ల ఎంత న్యాయం జరుగుతుంది తిరిగి తీసుకుంటుందో ధరణి వల్ల అన్యాయమైన ప్రజల గోడును తెలుసుకుంటుందో వేచి చూద్దాం



మీ.
అంబటి తిరుపతి
వెలుతురు స్టేట్ రిపోర్టర్.
9949055604

# సినిమా-రాజకీయం.. ఏం జరుగుతోంది?

**హైదరాబాద్ , ఆగస్టు 19 వెలుతురు:** తెలుగు ప్రజలు సినిమాని విపరీతంగా ప్రేమిస్తారు. హీరోలను ఆరాధిస్తారు. ఒకప్పుడు దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు మద్రాస్ కేంద్రంగా ఉండేది. కేవలం సినీ తారలను చూసేందుకే తెలుగు టూరిస్టులు మద్రాసు వెళ్లేవారు. ఎన్‌టి రామారావు, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్ బాబు వంటి అగ్రనటులు ..వాణిశ్రీ, జయసుధ, జయప్రద,శ్రీదేవి, అంతకు ముందు తరంలో సావిత్రి, జమున, క్రుష్ణ కుమారి వంటి తారలను చూడకుండా వచ్చేవారు కాదు. ప్రతి రోజు ఉదయం నిర్ణీత సమయంలో తారలు తమ బాల్కనీ నుండి అభిమానులకు దర్శనం ఇస్తుండేవారు. కాసేపు వారితో ముచ్చటించేవారు. మొదటి నుంచీ సినీ ప్రేక్షకులకు నటీనటుల పట్ల ఆరాధ్య భావన ఉంది. అభిమాన సంఘాల హడావుడి సంగతి సరేసరి. అయితే అప్పట్లో నిర్మాత దర్శకులు సామాజిక స్పృహ, సామాజి బాధ్యతతో సమకాలీన అంశాలు ఇతివృత్తంగా సినిమాలు తీసేవారు. అలాగు ఇంటిల్లిపాది చూడదగిన కుటుంబ కథా చిత్రాలు, కామెడీ మూవీస్ ఎక్కువగా వచ్చేవి. హీరోలు కూడా అలాంటి కథలకు ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే ఇప్పుడు అది లోపించింది. నటులుగా తమకు సమాజంపై బాధ్యత ఉంటుందని భావించే సినీతరం తగ్గిపోయింది. తప్పు పనులు చేయకూడదు, చేస్తే వాటి ప్రభావం తమ వ్యక్తిత్వంపై, సినీప్రస్థానంపై పడుతుందనే ఆలోచన, భయం ఇప్పటి సినిమావాళ్లలో తక్కువగా ఉంది.సినిమాల్లో వ్యాపారధోరణి పెరిగి ప్రేక్షకులు, అభిమానులను సినిమా విజయానికి, రాబడికి వాడుకోవటం జరుగుతోంది. నేటి సినిమావాళ్లు ప్రజలకు ఇచ్చేదేమీ లేకున్నా, జనం సొమ్ముతో బ్జడెట్‌ను ఎలా రాబట్టుకోవాలో అనే ఆలోచనే వారికి ప్రధానమైంది. ఇలా క్రమంగా పాత విలువలకు దూరమవుతూ సినీజీవులు రకరకాల సమస్యలను సృష్టిస్తున్న ఉదంతాలు ఈ మధ్య వరుస కడుతున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత ఉత్పన్నమైన కొన్ని సంఘటనలు రాజకీయ దుమారాన్నికూడా రేపాయి. సాధారణంగా రాజకీయ పార్టీలు సినిమావాళ్లతో మంచి సంబంధాలనే నెరుపుతుంటాయి. ఎన్నికల ప్రచారానికి వాడుకోవచ్చని మర్యాద ఇస్తుంటారు. అయితే ఈ మధ్య లోబ్జడెట్ సినిమాలు పెరిగి పెద్దనటుల సినిమాలు తగ్గిపోతున్నాయి. పాన్ ఇండియా సినిమాలపై పెట్టిన డబ్బు కోసం యువతను ఆకర్షించే పనిలోపడి పరిశ్రమ కుటుంబ ప్రేక్షకులకు దూరమవుతోంది. దీనివల్ల సినిమావాళ్లపై రాజకీయ పార్టీలకు గురి కూడా తగ్గిపోతోంది. వారిని ప్రత్యేకంగా చూడాలనే అవసరం కూడా ఇప్పుడు కానరావడం లేదు. దీనికి కారణం సినిమావాళ్ల తీరే ప్రధానమని చెప్పవచ్చు. తమ హీరోలను ఏమైనా అంటే ఊరుకొనేది లేదు అనే వీరాభిమాన ప్రేక్షకులు కూడా కరువవుతున్నారు. ఈ మధ్య హీరో నాగార్జున ఫంక్షన్ హాల్‌ను హైడ్రా యంత్రాలు నిట్టనిలువునా కూల్చేసినా అడిగేనాథుడే లేకుండాపోయాడు.



తప్పు ఆయనదా కాదా అనే విషయం పక్కనపెడితే ప్రముఖ హీరోగా పేరు, గుర్తింపు ఉన్నా ఆయన్ని తాకడానికి ప్రభుత్వం వెనుకాడలేదు. పైగా హైదరాబాద్ చెరువుల పరిరక్షణకు బయలుదేరిన ఆ ప్రభుత్వ సంస్థ ఏకంగా నాగార్జున షెడ్ల నేలమట్టంతోనే తన పనికి శ్రీకారం చుట్టింది. చెరువు ఒడ్డుపై 2010లో నిర్మించిన ఈ కట్టడం కోర్టు స్టేపై కొనసాగి 14 ఏళ్ల తర్వాత ఆగస్టు 24 న కూల్చివేతకు గురైంది. ఈ చర్యతో సినిమావాళ్లంటే గొప్పేమీ కాదని ప్రభుత్వం చేతల ద్వారా రుజువు చేసింది. మామూలు మనుషులకు, సినిమావాళ్లకు తేడా ఏమి లేదని మొత్తం సినీ పరిశ్రమకే రేవంత్ సర్కారు షాకిచ్చింది. దెబ్బ మీద దెబ్బగా నాగార్జున కుటుంబాన్ని మంత్రి కొండా సురేఖ వార్తల్లోకి లాగారు. నాగార్జున కొడుకు విడాకుల విషయంలో కెటిఆర్ ప్రమేయం ఉందంటూ ఆవిడ సినీరంగానికి, రాజకీయాలకు కొత్త ముడివేశారు.సినీ పరిశ్రమ యావత్తు మంత్రి మాటల పట్ల మూకుమ్మడిగా తీవ్ర అభ్యంతరం తెలపగా చిన్న మాటతో ఆమె కథ ముగించారు. తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని కెటిఆర్ కోర్టుకు వెళ్లారు. కానీ నాగార్జున పరివారం మాత్రం ఇది ఇంతటితో ఆగితే చాలనుకున్నారు. ప్రభుత్వంలో ఉన్న ఒక మహిళా మంత్రితో యుద్ధానికి దిగితే మరింత చిక్కుల పాలవడమే అని వారు అనుకున్నారేమో. ఇలా ఘనమైన అక్కినేని వారసత్వం తల దించుకోక తప్పలేదు. నటుడు మోహన్ బాబు ఇటీవల ఒక టివి ఛానల్ రిపోర్టర్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే కదా. 2007లో ఆయనకు పద్మశ్రీ అవార్డు వచ్చింది. 1995 –2000 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1993 నుండి ఓ విద్యాసంస్థను నడుపుతున్నారు.అలాంటి వ్యక్తి విలువలన్నీ మరచి తీవ్ర ఆవేశంతో ఛానల్ మైకును లాక్కొని విలేకరి తలపై తీవ్రంగా కొట్టిన దృశ్యాలు అందరు చూశారు. 72 ఏళ్ల వయసులో సహనం, సంయమనాన్ని మరిచిన ఆయన ఈ దుశ్చర్యతో తీవ్ర విమర్శను ఎదుర్కోక తప్పలేదు. విలేకరులు రో÷–డడెక్కి ఆందోళన చేశారు. కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. 'మోహన్ బాబు పరారీ –పోలీసు బృందాల గాలింపు' అని టివి స్క్రోలింగ్స్ వచ్చాయి. ఐదు రోజుల తర్వాత ఆయన దిగి వచ్చి హాస్పిటల్‌కు వెళ్లి ఆ విలేకరి ముందు పశ్చాత్తాపం ప్రకటించక తప్పలేదు. ఇక ఇప్పుడు ఫోకస్ అంతా అల్లు అర్జున్‌పై పడింది.

పుష్ప 2 ప్రీమియర్ షోకు వచ్చిన ఓ కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. హీరో అల్లు అర్జున్ రాకతో ఏర్పడ్డ తొక్కిసలాటలో ఇల్లాలు చనిపోగా, ఓ బాలుడు చావు బతుకుల్లో ఉన్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల్లో అల్లు అర్జున్ పేరు కూడా చేర్చారు.13వ తేదీన ఆయనను పోలీసులు అరెస్టు చేసి చంచల్ గూడ జైలుకు తరలించగా అదే రోజు సాయంత్రం మధ్యంతర బెయిల్ లభించింది.14 ఉదయం విడుదలై ఇంటికి చేరుకున్నారు. విషాదంలో ఉన్న కుటుంబాన్ని హీరో పరామర్శించకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి. దీనికి తోడు ఆయన అరెస్టు, విడుదలపై సినీ పరిశ్రమ చేస్తున్న సందడి అతిగా ఉందని అంటున్నారు. అయితే రకరకాల వీడియో క్లిప్పింగ్స్‌తో నెటిజన్లు ఈ సందర్భానికి రాజకీయ రంగు పులుముతున్నారు. సినిమా కార్యక్రమంలో అల్లు అర్జున్ తెలంగాణ ముఖ్యమంత్రి పేరును మరిచిపోయి తడబడడం ఒక వీడియోలో ఉంది. ఈ అరెస్టుతో రేవంత్ బదులు తీసుకున్నాడని చెప్పుకుంటున్నారు. సినిమా పరిశ్రమలో బలమైన ఈ కుటుంబం రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను తికమక పెట్టినా ఆశ్చర్యం లేదు. అల్లు అర్జున్ అరెస్టు విడుదల చూస్తుంటే రాష్ట్రం లోపలేస్తే కేంద్రం విడిపించినట్లుంది. ఇదే కోణంలో విభేదాలు పెరగవచ్చు. ఈ సంఘటనల నేపథ్యంలో– ఫక్తు వ్యాపారంగా మారిన సినీ పరిశ్రమపై ప్రభుత్వం కఠినంగానే ఉండాలి. ప్రీమియర్ షోలు, మొదటి వారాల ప్రదర్శనల టికెట్ల ధరల పెంపు, భారీ ప్రమోషన్ ఫంక్షన్లకు అనుమతి లాంటి విషయాలను పునఃసమీక్షించాలి. పుష్ప తొక్కిసలాట తర్వాత ఇకపై స్పెషల్ షోలు, అధిక ధరలు ఉండవని మంత్రి కోమటి రెడ్డి అన్నట్లు వార్తల్లో వచ్చింది. ప్రభుత్వం దానికి కట్టుబడి ఉంటుందో లేదో చూడాలి. ఉంటే మాత్రం ప్రేక్షకుల బాధలు తీరటమే కాదు

## హయత్ నగర్ లో పలు కాలనీల్లో
# రోడ్ల నిర్మాణం చేపట్టాలి
### - కాలనీ వాసులు



**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 19:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గురువారం నాడు పలు కాలనీవాసుల వినతి మెరకు డివిజన్ లోని డిఫెన్స్ కాలనీ, మిధాని కాలనీ, మహా గాయత్రీ నగర్ కాలనీ తో పాటుగా పలు ఇతర కాలనీల్లో కార్పొరేటర్ అధికారులతో కలిసి పర్యటించారు, ఈ కాలనీ లో ఉన్న రోడ్ల పరిస్థితిని వారికీ వివరించారు, ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని పలు కాలనిలో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడం తో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే డివిజన్ లోని పలు కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి లెవెల్స్ పరిశీలించి, ఎస్టిమేషన్స్ రూపొందించి, నిధులు మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన తెలియజేయడం జరిగింది . ఈ పరిశీలనలో ఏఈ హేము నాయక్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ , కాలనీలలోని ప్రజలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ం

## సిపిఐ పార్టీ 100 వ వసంతాల ఉత్సవ గోడ పత్రికాను అవిసరించిన నేతలు



**వెలుతురు, అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 19:**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ఆధ్వర్యంలో ఈ నెల 26 న జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 వసంతాల ఉత్సవాలను జయప్రదం చేయాలనీ గోడ పత్రికలను ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరిసింగ్ నాయక్, ప్రజాసంఘాల నాయకులు, భూ పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు బస్సుల డ్రైవర్లు , ఓనర్లకి శంకరపల్లి పోలీస్ స్టేషన్లో అవగాహన




**శంకర్ పల్లి వెలుతురు డిసెంబర్ 19**
ఈ మధ్యకాలంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకొని శంకర్పల్లి పోలీస్ మరియు ఆర్టీవో అధికారులు కలిసి శంకర్పల్లిలోని ప్రైవేటు బస్సుల డ్రైవర్లు మరియు ఓనర్లకి శంకరపల్లి పోలీస్ స్టేషన్లో అవగాహన కల్పించటం జరిగింది, ముఖ్యంగా ఇతర రాష్ట్రాల సంబంధించిన ప్రైవేట్ వాహనాలు మరియు టాక్సీ ప్లేట్ వాహనాలు తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న డ్రైవర్లు చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని పక్క రాష్ట్రాల వాహనాలను ఆపి అందులో ఉన్న ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. చట్ట ప్రకారం అది నేరం, అలాంటి సంఘటనలు ఏవైనా తమ దృష్టిలోకి వచ్చినట్లయితే సంబంధిత ఆర్టీవో అధికారులకు తెలియజేయాలని దానిపై వాళ్ల అంతర్రాష్ట్ర సరిహద్దుల దగ్గర ఉన్న ఆర్టీవో చెక్పోస్టుల దగ్గర వాటిని పట్టుకుంటామని మరియు చట్ట ప్రకారం వాటికి ఫైన్ విధిస్తామని కొండాపూర్ ఎం వి ఐ కె. సునీత తెలియజేశారు. చట్టాన్ని తమ చేతిలోకి తీసుకొని బస్సులు ఆపి అందులోని ప్రయాణికులకు ఇబ్బంది కలగజేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ సీఐ కె శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

## అంగన్వాడి చిన్నారులకు బ్యాగులు పంపిణీ

**చేవెళ్ళ వెలుతురు డిసెంబర్ 19**



అంగన్వాడి విద్యార్థులకు దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని అంగన్వాడి టీచర్ ఉమారాణి అన్నారు. చేవెళ్ల వాస్తవ్యులు రాహుల్ ఫుట్ వేర్ యాజమాని ముఖేష్ తన కూతురు భవాని పుట్టినరోజు సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడి చిన్నారులకు వారి కుటుంబ సభ్యులతో కలిసి బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ కూతురు పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందన్నారు. మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు ముందు ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉమారాణి, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా మాట్లాడిన
# కేంద్రమంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుండి తొలగించాలి



### జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:
కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్,అంబేద్కర్ అని ప్రతీసారి అనే బదులు దేవుని గురించి మాట్లాడుకుంటే ఏడు జన్మల పుణ్యఫలం దక్కుతుందని కించపరిచే విధంగా మాట్లాడటాన్ని నిరసిస్తూ ఓయూ లోని న్యాయ కళాశాల వద్ద నిరసన తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచిన కేంద్రమంత్రి అమిత్ షాను తక్షణం కేంద్ర మంత్రివర్గం నుండి తొలగించాలని అన్నారు.ఈ దేశంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి,భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించి,కుల,మతాల అసమానతలను చీల్చి చెండాడి తన జీవితాన్నే త్యాగం చేసిన మహానుభావున్ని అలా అనడం దుర్మార్గం.అమిత్ షా వేంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని దళిత, బహుజన సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో వలిగొండ నరసింహ, దర్శన్, విజయ్ నాయక్ వేదాంత మౌర్య లోకేష్ పాపారావు అరుణ్ ఆంజనేయులు రవి మహేశ్ శ్రీనివాస్ వెంకటేష్ సమీర్ అంజి అభి నందు సురేష్ సతీష్ లోకేష్ సంజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి
# విద్యార్థులు నష్టపోకుండా చూడాలి

- సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెను విరమింప చేయాలి
- సి.ఎం రేవంత్ రెడ్డికి బాలల హక్కుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
విద్యార్థులు నష్టపోకుండా సమగ్రశిక్ష ఉద్యోగుల సంఘంతో చర్చించి వారి సమస్యలు పరిష్కారం చేయాలనీ బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

సమగ్రశిక్షలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరిని విద్యా శాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని తెలంగాణ సమగ్రశిక్షా ఉద్యోగులు గత 10 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు.

ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలని వారు కోరుతున్నారు. సుమారు 18 ఏండ్ల నుండి 19600 మందికి పైగా ఉద్యోగులు పాఠశాల విద్య మెరుగు కోసం కృషి చేస్తున్న తమ ఆర్థిక స్థితి గతులను దృష్టిలో ఉంచుకొని సమస్యలను పరిష్కరించాలనీ వారు కోరుతున్నారు.

ఐతే ఇవేమీ గొంతెమ్మ కోర్కెలు కావు. 2023 ఆగష్టు, సెప్టెంబర్ లో దాదాపు 25 రోజుల సమ్మె చేసిన సందర్భంలో అప్పటి టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి గారు తమ ధర్నా పాయింట్ వద్దకు వచ్చి సమ్మెకు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లో సచివాలయానికి పిలిచి మీ డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చారనీ, సమగ్ర శిక్ష ఉద్యోగులు అంటున్నారు. ఇచ్చిన హామీ ప్రకారం తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వీరి ఉద్యమానికి రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు మద్దతునివ్వడమే కాకుండా ప్రత్యక్షంగా ఉద్యమంలో భాగస్వాములౌతున్నాయి.

ఇదిలా ఉండగా సమగ్ర శిక్ష ఉద్యోగులు, కస్తూర్బా విద్యాలయాల సీఆర్టీలు, గురుకులాల సీఆర్టీలు గత 10 రోజులుగా సమ్మెలో ఉండడంతో ఆయా విద్యాలయాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు చదువులు కొనసాగడం లేదు. విద్యాపరంగా వాళ్ళు నష్టపోతున్నారు. దీనితో మా టీచర్స్ మాకు కావాలనీ విద్యార్థులు కూడా అక్కడక్కడ ఆందోళన చేస్తున్నారు.

గత వారం రోజుల నుండి కలెక్టర్ కార్యాలయాల ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా చేస్తుండడంతో పిల్లలకు చదువులు కొనసాగడంలేదు. దీంతో ఖమ్మం జిల్లాలో కెజీబీవీ బాలికలు మా చదువులు కొనసాగాలంటే మా టీచర్స్ మాకు కావాలంటూ ప్రభుత్వంను డిమాండ్ చేస్తున్నారు.

కావున వెంటనే వారి సమస్యలు పరిష్కరించి విద్యార్థులు నష్టపోకుండా చూడాలని బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ట్విట్టర్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞాపన పత్రం పంపినట్లు వారు తెలిపారు.



**ఇంజమూరి రఘునందన్,**
(సెల్: 9866102962)
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం

## అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం
# రద్దు చేయాలి

- ఆయనపై ఎస్సి ఎస్టీ కేసు పెట్టాలి
- అంబేద్కర్ కే కాదు దేశానికి అవమానమే
- కేవిపిఎస్ అంబర్ పేట్ జోన్ కమిటీ

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ అంబర్ పేట్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ తిలక్ నగర్ చౌరస్తా ల్లో దగ్ధం చేయడం జరిగింది. అమిత్ షా ఖబడ్దార్ అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ కేవీపీఎస్ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారుఈ సందర్భంగా కెవిపిఎస్ నగర నాయకులు మహేందర్ కేవీపీఎస్ గ్రేట్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ జిల్లా కార్యదర్శి బి.సుబ్బారావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచి మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.
అహంకార పూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి శ్రీ అమిత్ షా రాజీనామా చేయాలని, మరియు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు,
ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారుఅమిత్ షా మరియు బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువయిందన్నారుఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం , సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు మరియు ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుందన్నారు డిసెంబర్ 20,21నఅన్ని సామాజిక ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నగర నాయకులు జి రాములు నియోజకవర్గ సభ్యులు అర్జున్ జనార్ధన్ మహదేవ్ కిషన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇక్ఫాయ్ బిజినెస్ స్కూల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

# లీడర్ షిప్ సమ్మిట్ పై అవగాహన



**శంకర్‌పల్లి వెలుతురు డిసెంబర్ 19**
క్లబ్ సంకల్ప్ ఐఎఫ్ఎచ్ఇ యొక్క అధికారిక నాయకత్వం మరియు నేషన్ బిల్డింగ్ క్లబ్ రంగారెడ్డి జిల్లా, శంకర్‌పల్లి మండలంలోని దొంతనపల్లి గ్రామంలో ఉన్న ఇక్ఫాయి విశ్వవిద్యాలయంలో "లీడర్‌షిప్ సమ్మిట్"ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు లీడర్‌షిప్ సమ్మిట్ అనేది కలలు, ఆకాంక్షలు మరియు ఎదుగుదల కోసం నిర్వహించిన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా, మహారాజ్‌పేట జిల్లా పరిషత్ పాఠశాలలో 7 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులను సమ్మిట్‌కు ఆహ్వానించారు. ప్రతిభాశాలులు మరియు ఉత్సాహవంతమైన విద్యార్థులు తమ ఆకాంక్షలు మరియు భవిష్యత్తు కలలను వ్యక్తం చేశారు. వారి మాటలు వారి యొక్క దృష్టి కోణాన్ని మరియు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వాటిలో ప్రాముఖ్యమైన నాయకత్వ లక్షణాలు కూడా ఉన్నాయి. ఈ ఘట్టం తర్వాత మరో ఆసక్తికరమైన కాన్క్లేవ్ సెషన్ జరిగింది. ఇది పరిశ్రమ నిపుణులతో వారి రంగానికి సంబంధించిన అంశాలను చర్చించే కార్యక్రమం. ఈ కార్యక్రమానికి కిడాంబి శ్రీనివాస్ విఎన్ఆర్ (విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ)లో సిఎస్ఆర్ ఫండ్స్ టీమ్ లీడ్ అరిందమ్ దత్తా ా ఇన్సూరెన్స్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆఫ్ ఇండియా యొక్క సలహాదారు మరియు మాజీ సిఈఓ. ప్రవీణ్ ఉపాధ్యాయ్- హెడ్ ఆఫ్ ఫెసిలిటీస్ అండ్ సస్టైనబిలిటీ, విర్ధుస హైదరాబాద్. శశిధర్ సింగంపల్లి - చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్- ప్రొక్టెమ్. 4 గౌరవనీయమైన ప్యానెల్ సభ్యులు గొప్ప సెషన్‌లో భాగం కావడానికి ఆహ్వానించబడ్డారు. సెషన్‌కు మోడరేటర్‌గా ప్రొఫెసర్ మాధవి గరికపర్తి(మార్కెటింగ్ ఫ్యాకల్టీ మరియు స్టూడెంట్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్ ఐఎఫ్ఎచ్ఇ వ్యవహరించారు. నాయకత్వంలో నైతిక సందిగ్ధతలను నావిగేట్ చేయడంపై అతిథులు వారి అంతర్దృష్టులు మరియు నిజ జీవిత అనుభవాలను పంచుకున్నారు. వ్యాపారం ఎలా స్థిరంగా ఉంటుంది. సంస్థలలో సుస్థిరత మరియు నైతిక పద్ధతులను నడిపించాలని నాయకులు ఎక్కువగా భావిస్తున్నారు. సామాజిక అవసరాలతో వ్యాపార లక్ష్యాలను సమలేఖనం చేసే ఈఎస్జి (పర్యావరణ, సామాజిక, పాలన) కారకాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఒక ముఖ్యమైన అంశంగా మారుతుంది. నిబద్ధత అనేది సమానత, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని జట్టు సభ్యులలో ప్రేరేపిస్తుంది. నిజమైన నాయకుడు నిబద్ధతను పాటించాలి మరియు జట్టు సభ్యులను ఏక తాటిపై నడిపించాలి. విద్యార్థులకు మరియు అతిథులకు మెమొంటోలు అందించడంతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. క్లబ్ సంకల్ప్ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పును సృష్టించడానికి నాయకత్వం, సేవ మరియు స్ఫూర్తి యొక్క పాత్రను చాటి చెబుతుంది.

# పెంజర్ల లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పరిశీలించిన కలెక్టర్



**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 19:**
రంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరే విధంగా ప్రభుత్వం జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలోపరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసంప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్నతీరును పరిశీలించిన కలెక్టర్, వారికి సూచనలు చేశారు. రోజుకు ఎన్నికుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. ప్రభుత్వమార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలనుఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈనెలాఖరులోగా ప్రణాళికాబద్ధంగా సర్వే పూర్తి చేయాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగాఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులోపొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీపరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

అనంతరం పెంజర్ల గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రమును ఆకస్మికంగా తనిఖీచేశారు. ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు వస్తున్నారు. గ్రామంలోని గర్భిణిలకు సరైన మందులు, పరీక్షలు నిర్వహిస్తున్నారా అని అడిగితెలుసుకున్నారు. ప్రతి పదిహేను మంది మహిళలో ఒకరికి అబార్షన్ అవుతున్నందున దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల అబార్షన్ జరిగిన మేఘన అనే మహిళతో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అబార్షన్ లు జరగకుండా తగిన వైద్యం అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అధిక మొత్తంలో ప్రసవాల జరిగేలా చూడాలని డాక్టర్, సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బందితోపాటు పేషెంట్లకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది విధులకు సరైన సమయానికి హాజరు కావాలని,ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు.

# పెంజర్ల ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ నారాయణ రెడ్డి





**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 19:**
రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని పెంజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురు వారం ఆకస్మికంగాతనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలను, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పదవ తరగతి సందర్శించివిద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యం వహించరాదని, భయంతో పరీక్షలు రాయవద్దని, ఆత్మవిశ్వాసంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. కృషి, పట్టుదలతో పరీక్షలు రాసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. పాఠశాలకు గైర్హాజరు అవకుండా క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. మళ్ళీ మళ్ళీ ఇలాంటి అవకాశం రాదని, అందుకే బాగా చదివి పదవ తరగతిలో అధిక ఉత్తీర్ణత శాతంను సాధించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సరియైన ప్రణాళికతో సిద్ధం కావాలని అన్నారు.



పదవ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని సూచించారు. పదవ తరగతిలో 10కి 10 గ్రేడ్ పాయింట్స్ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనమును పరిశీలించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రమును సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రములోని పిల్లలతో ముచ్చటించారు. పిల్లల పేర్లు, వారు వేసే డ్రాయింగ్ ను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు, గర్భిణిలకు అందిస్తున్నఆహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలో రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. చిన్న పిల్లలు, మహిళల్లో పోషకాహార లోపాన్ని గుర్తించి వారికి సరైన ఆహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలలో ఉన్న బరువు, ఉండాల్సిన బరువు వివరాలను నమోదు చేయాలని, పిల్లల్లో అనిమియా రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



## రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### - ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్

**వెలుతురు న్యూస్ సూర్యాపేట. డిసెంబర్ 19.**
అసంఘటీత రంగం లో పనిచేస్తున్న లారీ, ఆటో, ట్రాక్టర్, కార్, గూడ్స్, మొదలైన కార్మికులందరికి సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని తెలంగాణ పబ్లిక్ & ప్రయివేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ & సిఐటియు అనుబంధం )సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం. రాంబాబు. డిమాండ్ చేశారు. గురువారం నాడు స్థానిక సీఐటీయూ కార్యాలయం లో జిల్లా కమిటీ సమావేశం లో సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వస్తువులను ఒక చోటునుండి మరొక చోటుకు చేరవేయటంలో గాని, ప్రజలను వారి గమ్య స్థానాలకు తీసుక పోవటములో రావాణా రంగ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ప్రభుత్వాలనుండి ఎలాంటి ప్రయోజనం పొందటం లేదన్నారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వలన ఆటో కార్మికులు ఆదాయం కోల్పోయారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవటం వలన కుటుంబాలను పోషించుకోలేక, పైనాన్స్ చెల్లించ లేక, పైనాన్స్ వారి వేధింపులు భరించలేక నిత్యం ఆటో కార్మికులు ఆత్మహత్య లకు పాల్పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన లేబర్ కోడ్స్ ను ఉపసంహారించు కోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు సంవత్సరానికి పన్నెండు వేలు ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రవాణా కార్మికులసమస్యల పరిష్కారం కొరకు కార్మికులు ఐక్య పోరాటలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వి. సాయి కుమార్, బచ్చలకూరి స్వరాజ్యం, వట్టె యర్రయ్య, నీలా రామ్మూర్తి, జూలకంటి కిషోర్ కుమార్,వజ్జె సైదయ్య తదితరులు పాలొన్నారు.

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 19**
మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రామన్నపేటలో ఏర్పాటు చేయబోయే ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులు ఇవ్వడం లేదని ఇక్కడ ఏర్పాటు చేయబోము అని స్పష్టమైన ప్రకటన చేయాలని తెలియజేయడం జరిగింది. అలాగే అందులో ఉన్న ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు. మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్. గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, ఎస్కే చాంద్. పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిరియాల మల్లేశం, బొడ్డు అల్లయ్య, ల వవణం రాము, ఆవుల శ్రీధర్, ఎడ్ల రామచంద్రారెడ్డి, ఎండి మోసబ్, చిన్న పాక రమేష్, నల్ల సైదులు, చెరుకు ఉపేందర్, శివరాత్రి కుమార్, బాసాని రాజు, బద్రి, నరసింహ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల...



**కూకట్ పల్లి డిసెంబర్ 19 వెలుతురు:**
క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో ఫ్రెండ్లీ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్, షాలేం ఇవాంజికల్ చర్చ్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సామ్ జాషువ, ఎం.ఎం.సురేష్, రవి బాబు, సుమన్, జయరాజు, ప్రభుదాస్, ఆంద్రుస్ కుమార్, జాన్, విల్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు క్రిస్మస్ కానుక లు అందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి డిసెంబర్ 19 వెలుతురు:**
క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలో ఉన్న పాస్టర్లందరికి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అన్నారు. డివిజన్ లో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, మోజెస్, పాస్టర్స్ ఇస్రాయిల్, ఎం.రాజు, ఎం.ఎం.సురేష్, సత్యరాజు, గోపి, శ్యాముల్, నాగభూషణం, సుమన్, జాషువ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు....



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని సత్వార్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి కుమారుని నిశ్చితార్థం కార్యక్రమం హైదరాబాద్ లోని ప్రకృతి రెస్టారెంట్లో బుధవారం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మండల యువత అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నారెడ్డి, జగదీష్ ,సత్వార్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సహీద్, నాయకులు మహేష్ రెడ్డి, మైనుద్దీన్, మానిక్ రెడ్డి, సమద్ సాబ్, నాగిశెట్టి, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన క్రిస్మస్ సంబరాలు...



### ఘనంగా బీసీసీ సెమీ క్రిస్మస్ వేడుకలు..

### భాగ్యనగరిలో క్రిస్మస్ సందడి...

### అలరించిన ఆ పాత మధురాలు, క్వయర్ సాంగ్స్ , స్పెషల్ స్కిట్లు...



**శేర్లింగంపల్లి డిసెంబర్ 19 వెలుతురు:**
గ్రేటర్ హైదరాబాద్ లోని ప్రధాన ఆలయాలు, చర్చ్ ల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గ్రాండ్ క్రిస్మస్, మెగా క్రిస్మస్, సెమీ క్రిస్మస్ పేరుతో నిర్వహిస్తున్న వేడుకలు చిన్నా పెద్ద అందరినీ అలరిస్తున్నాయి. హైదరాబాద్ కూకట్ పల్లి లోని భాగ్య నగర్ సెంట్రల్ చర్చ్ లో పది రోజుల పాటు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బిసీసీ ఫెస్ట్ -2024 పేరుతో జరుగుతున్న ఉత్సవాల్లో ప్రముఖ దైవజనులు రెవరెండ్ జి.డేవిడ్ ప్రశాంత్ పాల్గొని పండుగ సందేశాన్ని అందించారు. బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షులు , సీనియర్ సంఘ కాపరి డాక్టర్ విప్పర్తి అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. కాగా నిర్మల సామ్ బాబు , జాలీ సామ్ , జిన్నీ సామ్ వేడుకల సమన్వయ పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహించారు. అందాల తార అరుదెంచే నాకై అంబర వీధిలో శ్రీ యేసుండు జన్మించే రేయిలో, ఓ సద్భక్తులారా లోక రక్షకుండు వంటి సుమధుర భక్తిగీతాలు క్రిస్మస్ వేడుకలకు మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించాయి. బీసీసీ క్వయర్ బృందం సభ్యులు జ్యోతి రావు, పాలీన ఎడిత్ , మేరీ కంభం , షాలిని, మౌనిక , నిఖిత తదితరులు ఆలపించిన ఆ పాత మధురాలు భక్తులను అలరించాయి. స్థానిక దైవ జనులు పాస్టర్ నందా, ఇజ్రాయేల్, జాకబ్ రాజు తో పాటు హైదరాబాద్ బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ సాల్మన్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంఘ పెద్దలు సతీష్ మంద్రు, కంభం శ్యామ్, రత్నమయ్య, జి.సతీష్ తదితరులతో పాటు బీసీసీ మహిళా సమాజం సభ్యులు లక్ష్మి బెనర్జీ, వసుంధర, రత్నకుమారి, రోజారాణి, మంజుల బిందు, అమ్మాజమ్మ, విజయ తబిత తదితరులు పాల్గొన్నారు. చివరిగా ప్రముఖులకు ఆత్మీయ సత్కారంతో పాటు ఏర్పాటు చేసిన ప్రేమ విందులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలుగడ్డ పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు..





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలము రాయిపల్లి, హుగ్గెల్లి గ్రామాలలో ఆలుగడ్డ పంటను గురువారం రోజు ఏరువాక కేంద్రం ( డిపిఏటిటిసి ) సంగుపేట శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం (డిపిఏటిటిసి) - సంగుపేట్ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ రైతులకు ఆలుగడ్డ పంటలో ప్రధానంగా మట్టి ఎగద్రోసే పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల దుంపను సూర్యరశ్మి నుండి కాపాడటమే గాక, గాలి, నీరు ప్రసరణ సక్రమంగా అంది దుంప బాగా అభివృద్ధి చెందునని తెలిపారు. ముఖ్యంగా ఆలుగడ్డ పంటలో ఎక్కువగా నష్టపరిచే దుంప తొలుచు పురుగు యాజమాన్యం మరియు నివారణా చర్యలు రైతులకు వివరించడం జరిగింది. పొలములో అక్కడక్కడ పచ్చదోమ,మరియు తెల్లదోమ పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చి మొక్కలు గిడస బారేటట్లు చేస్తాయని, క్రమంగా వైరస్ తెగుళ్ళ వ్యాప్తికి గురిచేస్తాయని తెలిపారు. వాటి నివారణకు ఫ్లోనికామిడ్ 0.5 గ్రా.లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం (డిపిఏటిటిసి) వైపి 1 శ్రీకాంత్, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..

- ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలి...
- లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం...
- బిఆర్ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ..



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం (జిఎంపిఎస్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై హైదరాబాద్ లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద గొల్ల కురుమల ధర్నా కార్యక్రమానికి బయలు దేరుతున్న జహీరాబాద్ నియోజకవర్గ గొల్ల కురుమ సంఘం నాయకులు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాలూకా యువత అధ్యక్షులు రాజా రమేష్ లను జహీరాబాద్ పట్టణ పోలీసులు గురువారం రోజు ఉదయం ఇంటి వద్ద ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. తర్వాత వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్బంగా తట్టు నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా 2 వ విడత గొర్రెల పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేస్తున్నందుకు నిరసనగా ఈ రోజు ఇందిరాపార్కు వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ యొక్క ధర్నా కార్యక్రమానికి వెళ్తున్న మమ్మలని ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం చాలా బాధాకరమని, ఈ పద్ధతి సరైనది కాదని ఆయన వాపోయారు. మేము అడుగుతున్నది ఈ యొక్క ప్రభుత్వం గొల్ల కురుమలను మేము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో గొల్ల కురుమలకు రెండు లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న హామీని ప్రభుత్వం నెరవేర్చకుండా గొర్రెలు ఇవ్వకుండా డీడీలను డబ్బులు వాపసు ఇవ్వడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే రకంగా పశు వైద్యశాలలో ఎలాంటి మందులు అందుబాటులో లేవని, సంవత్సరం నుండి కనీసం నట్టల నివారణ మందులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫారెస్ట్ అధికారుల దాడులు పెరుగుతున్నాయని, అదే రకంగా మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్ గ్రేషియా ఇవ్వడం లేదని, రోజురోజుకు గొర్రెల దొంగతనాలు పెరిగిపోతున్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ లో ఉన్న గొర్రెల పరిశోధన కేంద్రం భూములను ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయిస్తూ దానిని మూసివేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గొల్ల కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికి పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రి లేరని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటం వలన ఎవరిని కలిసే అవకాశం కూడ ఇవ్వటం లేదని అన్నారు. ఆ శాఖకు శాశ్విత డైరెక్టర్ ను ఇతర అధికారులను నియమించడం లేదని, మా యొక్క సమస్యలను ఎవరి దగ్గర మొరపెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్రెల కాపరులు ఉన్నారన్నారు. ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. అనంతరం వారు తమ డిమాండ్లను తెలిపారు. వారి డిమాండ్లలో 1. దళారుల ప్రమేయం లేకుండా నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలి, 2. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గొర్రెల మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలి జీవాలకు ఉచితంగా దాన సరఫరా చేయాలి. 3. తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెల మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులు తాగించాలి అన్ని రకాల మందులు మరియు వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలి పశు వైద్యశాలలో పనివేళలో ఉదయం 7 గంటల నుండి ప్రారంభించిన మార్పులు చేయాలి. 4. 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులు గొర్రెలు మేపుతూ అడవుల వెంట తిరిగి మోకాలు చిప్పలు అరిగి ఏ పని చేయాలో చేతకాని పరిస్థితిలో ఉంటున్నారు కావున 50 సంవత్సరాలు నిండిన ప్రతి గొర్రెల కాపర సభ్యునికి నెలకు 5000 రూపాయల పింఛను ఇవ్వాలి. 5. వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. 6. కేంద్ర ప్రభుత్వం నేషనల్ లైవ్ మిషన్ ( ఎన్ఎల్ఎం ) పథకంలో గొల్ల కురుమలకు 50 శాతం రిజర్వేషన్ తో గొర్రెల ఫామ్స్ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలి.7. పాలమూరు గొర్రెల పరిశోధన కేంద్రానికి రెండు వందల ఎకరాలు స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలి. 8. పాలన సమయం ముగిసిన సొసైటీలకు అన్నింటికీ వెంటనే ఎన్నికలు నిర్వహించాలి కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్ ల విడదీసి రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలి. 9. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పశువుల సంత ను గొర్రెల పెంపకం దారుల సొసైటీలకు కేటాయించి జీవాలను అమ్మకాలు తూకం పద్ధతిలో జరిగేలా చర్యలు చేపట్టాలి. 10. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

## వివాహ వేడుక లో పాల్గొన్న మహమ్మద్ తన్వీర్...



**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల కేంద్రములోగల ఎస్.ఎల్. ఆర్. ఫంక్షన్ హాల్ లో న్యాల్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మొహమ్మద్ ముస్తఫా సోదరీమణి వివాహ వేడుకలో మాజీ టిజిఐడిసీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొని నూతన వరునికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ కౌన్సిలర్లు మోతిరం, రాములు నేత, యువజన కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి, ముజఫర్, ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి తృతీయ వార్షికోత్సవంలో పాల్గొన్న వై.నరోత్తం..

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం పోట్ పల్లి గ్రామంలో గురువారం జరిగిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవం (జాతర) ఉత్సవాలలో మాజీ టిఎస్ఎస్ సిసిడిసి చైర్మన్ వై. నరోత్తం పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా కప్పి సన్మానించారు. ఈ ఉత్సవాలలో వారితోపాతో మాజీ సర్పంచ్ సిద్దన్న పాటిల్, నాయకులు జి.నర్సింలు, చంద్రశేఖర్, బీమ్ రావు, మాణిక్యప్ప, బి.మల్లన్న, పి.జి.సతీష్, చెంగల్ జైపాల్, రాములు, బిచ్చన్న, మల్లన్న, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## నటుడు మోహన్ బాబకు షాక్

### ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,డిసెంబర్19( వెలుతురు):**
సినీ నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷-లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు.

# హాజరత్ మౌలానా మొయిజుద్దీన్ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు..

- ఫైనల్ లో విజేతగా నిలిచినా తుమ్మన్ పల్లి బ్రదర్స్ జట్టు..
- విజేత జట్టుకు ట్రోఫీ ప్రధానం చేసిన కాంగ్రెస్ యువ నాయకుడు మున్న

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గెలిచిన వారు పొంగిపోకుండ ఓడినవారు కృంగిపోకుండా ముందుకు సాగి భవిషత్తులో జరిగే టౌర్నీలకు సిద్ధం కావాలని, క్రమశిక్షణ, అంకితభావంతో ఆడే వారు ఎప్పటికి విజేతలే అని కోహిర్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు మున్న అన్నారు. గురువారం నాడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండల కేంద్రంలోని హాజరత్ మౌలానా మొయిజుద్దీన్ క్రికెట్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఫైనల్ పోటీల్లో తుమ్మన్ పల్లి బ్రదర్స్ వర్సెస్ గడి ఫ్రెండ్స్ సీసీ మధ్య జరిగింది. గడి సీసీ టాస్ గెలిచి తుమ్మన్ పల్లి బ్రదర్స్ కు బ్యాటింగ్ కు ఆహ్వానించడంతో నిర్ణిత 8 ఓవర్లలో 4 వికెట్ల నష్టనికి 86 పరుగులు చేసి గడి సీసీకి 8 ఓవర్లలో 87 లక్ష్యం ఇవ్వగా



గడి 7.2 ఓవర్లలో 56 పరుగులకు అలౌట్ అవ్వడంతో 30 పరుగుల తేడాతో తుమ్మన్ పల్లి బ్రదర్స్ విజయం సాధించి టౌర్నీని కైవసం చేసుకుంది. టౌర్నీ ఆద్యంతం మంచి ప్రదర్శన కనబర్చిన ఇమ్రాన్ చిక్కి కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ నాయకులు మున్న చేతుల మీదుగా ప్రదానం చేయగా ఫైనల్ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఇమ్రాన్ ఖాన్(నాని) కి కోహిర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ముజమ్మిల్ చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. కార్యక్రమంలో కోహిర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ ముజమ్మిల్, కోహిర్ మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు సర్వర్ ఫిర్దోస్, కాంగ్రెస్ నాయకులు మజీద్ ఇంజినియర్, పిచారేగడి మున్న, మొహమ్మద్ జలీల్ అహేమద్ మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు, వాహిద్ భాండారి రియల్ ఏస్టేట్, అహేమద్ తుమ్మన్ పల్లి రియల్ ఎస్టేట్, ఖాయ్యుమ్ టెక్నికల్, శభాజ్ మోడల్, నాయకులు, క్రీడాకారులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ కి చేంజ్ మేకర్స్ అవార్డు




చేంజ్ మేకర్స్ అవార్డు అందుకుంటున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి

**తుర్కయంజాల్, వెలుతురు , డిసెంబర్ 19**
స్వచ్ఛభారత్ మిషన్ లో భాగంగా 2021 నుండి 2024 సంవత్సరం వరకు స్వచ్ఛత, స్వచ్ఛ సర్వేక్షన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చేంజ్ మేకర్స్ అవార్డును లభించింది. గురువారం ఢిల్లీలో సెంట్రల్ ఫర్ సైన్సెస్ అండ్ ఎన్విరాన్మెంట్, మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా సిల్వర్ హెూక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేంజ్ మేకర్స్ కార్యక్రమంలో సిఎస్ఈ డైరెక్టర్ డా. సునీత నరైన్ చేతుల మీదుగా తుర్కయంజాల్ మున్సిపాల్ కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.హరీష్ లు చేంజ్ మేకర్స్ అవార్డు అందుకున్నారు.

## గురుకులాల్లోనే బెటర్ ఎడ్యుకేషన్

**ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి**



**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 19 :**
సంగారెడ్డి జిల్లా :- గురుకులాల్లోనే బెటర్ ఎడ్యుకేషన్ ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని బాచెపల్లి గర్ల్స్,శంకరంపేట బాయ్స్ మహాత్మ జ్యోతిబాపూలే స్కూల్స్ ను గురువారం విజిట్ చేసి ప్రిన్సిపల్,టీచర్లతో మాట్లాడి, పలు రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న అనేకమంది గురుకులాల్లో చదివిన స్టూడెంట్సే నని అన్నారు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ షెడ్యూల్ వచ్చినందున వారికి సబ్జెక్టుల వారీగా ప్రత్యేక స్టడీ అవర్స్ తో పాటు 100% రిజల్ట్ వచ్చేలా స్టూడెంట్స్ ఎంకరేజ్ చేయాలన్నారు. స్టూడెంట్స్ కి చదువుతోపాటు అంతర్గతంగా ఉన్న స్కిల్స్ ను టీచర్లు ఐడెంటిఫై చేసి మోటివేషన్ ద్వారా ఎంకరేజ్మెంట్ చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్టూడెంట్స్ కి కాస్మోటిక్స్ తో పాటు డైట్ చార్జెస్ పెంచినందున మెనూ ప్రకారం క్వాలిటీ భోజనం పెట్టాలన్నారు. ఈవినింగ్ రోల్ కాల్ లో ఆర్సీవో స్టూడెంట్స్ ను మోటివేట్ చేసి తల్లిదండ్రులకు, స్కూలుకు మంచి పేరు తెచ్చేలా చదువుకుని బంగారు భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సంగమేశ్వర్ సార్, టీచర్లు స్టూడెంట్స్ ఉన్నారు.

## రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన నోటీసు తిరస్కరణ

- పక్షపాతంగా వ్యవహరించారని అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19(ఆర్ఎన్ఎ):**
రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ అభిశంసనకు ప్రతిపక్షాలు ఇచ్చిన నోటీసును సభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ తిరస్కరించారు. ధన్‌ఖడ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని నిరాధార ఆరోపణలతో, ప్రచారం కోసమే నోటీసు ఇచ్చినట్లు అభిప్రాయపడ్డారు. ఈ మేరకు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ తన నిర్ణయాన్ని రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు, సభకు తెలియజేశారు. ఈ నోటీసులకు వాస్తవ ప్రాతిపదికన లేదని, చట్టబద్ధమైన ఆందోళన కంటే ప్రచారం పొందడమే లక్ష్యంగా ఉందని డిప్యూటీ ఛైర్మన్ పేర్కొన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజ్యాంగ హెూదా అయిన ఉపరాష్ట్రపతిని అప్రతిష్టపాలు చేసే

## మినీ అంగన్వాడి మెయిన్ వేతనాలుగా చెల్లించాలి

**ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి**

**వెలుతురు నారాయణఖేడ్ డిసెంబర్ 19 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం లో మినీ వర్కర్లను మెయిన్ వర్కర్ల గుర్తించిన ప్రభుత్వం ఇప్పటివరకు రెండు నెలలు మాత్రమే ఫుల్ వేతనాలు చెల్లించడం జరిగింది మిగతా నెలలకు సంబంధించిన పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఈ ప్రభుత్వం నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు అంగన్వాడి టీచర్గా గుర్తించిన ప్రభుత్వం వారి వేతనాల కోతవించడం తీవ్రంగా ఖండించాలన్నారు ఇప్పటికైనా మినీ అంగన్వాడీ టీచర్లకు మెయిన్ వర్కర్ గా వేతనాలు వేయాలని డిమాండ్ హెచ్చరించారు ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కూడా చేపడతామని అసెంబ్లీ కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.



## అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి

కేంద్ర హెూంశాఖ మంత్రి పదివి నుండి తొలిగించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 19:**
భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన మనువాద మతోన్మాద కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తక్షణమే క్షమాపణలు చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రాజకీయ పబ్బం కోసం అంబేద్కర్ జపం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత అయన పేరు ఎత్తకూడదని చెప్పటం సిగ్గు చెటని అన్నారు. అంబేద్కర్ పై దాడి అంటే రాజ్యాంగం పై దాడి గానే దేశంలోని ప్రతి పౌరుడు భావించాలని అన్నారు. అతని వాఖ్యలను సుమోటాగా తీసుకొని అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని మంత్రి పదవి నుండి తొలగించాలని అన్నారు. భారత పార్లమెంటు చరిత్రలోనే ఇది చీకటి రోజు అని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాతపై వ్యంగ్యంగా అనుచితంగా మాట్లాడడం హేయమైన చర్య అని అన్నారు. బిజెపి తన మనువాద ధోరణిని మరోసారి పార్లమెంట్ సాక్షిగా చూపిందని అన్నారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలను అమిత్ షా వెనిక్కి తీసుకొని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో దేశ వ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సృజన్ కుమార్ హేచ్చరించారు



## పి ఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు..

- అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు...
- బి ఎం ఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్

**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 19:**
కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో బాగంగా గత రెండు రోజులుగా రాధాకృష్ణన్ కరీంనగర్ జిల్లాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ , జిల్లా నాయకులతో కలిసి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని లేబర్ అడ్డ కార్మికులు , స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్, బీడి కార్మికులను సమస్యలను బి ఎం ఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా పిఎఫ్ , ఈఎస్ఐ సమస్యలు ఉన్నాయని కార్మికులు ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. బిఎంఎస్ నేతలు రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్య లకు ప్రదాన కారణం యాజమా న్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, నిర్లక్ష్యమే కారణమేనన్నారు. స్టేట్ వండర్స్ అమ్మకాలు జరిపే



ప్రదేశాలు చూపించకుండా వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గురుకుల విద్యార్థికి గాయమైన ఘటనకు బాధ్యులుగా ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

- బీజేపీ పిలుపుతో గురుకులం వద్ద భారీగా నిరసన




**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 19:**




సర్వేల్ గురుకుల పాఠశాలలో వంట శాలలో నిర్లక్ష్యం కారణంగా 8 వ తరగతి విద్యార్థి శివరాత్రి శ్యామేల్ కాళ్లు కాలడం జరిగింది. వంట శాలలో పనిచేసే మనుషుల తగినతగా లేక విద్యార్థితో పని చేయించడం వల్ల వేడి రాగి జావా శరీరం పైన పడి గాయాల పాలయ్యాడు. ఈ ఘటనకు నిరసనగా భారతీయ జనతాపార్టీ మండల కమిటీ పిలుపు ఇవ్వడంతో భారీ ఎత్తున వివిధ విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. చౌటుప్పల ఆర్.డి.ఓ , సంస్థాన్ నారాయణపురం ఏం.ఆర్.ఓ గురుకుల పాఠశాల వద్దకు చేరుకొని నిరసన కారులతో మాట్లాడటం జరిగింది. ఈ నిర్లక్ష్యానికి తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి ,ఆ విద్యార్థికి మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలి. విద్యార్థికి 50 లక్ష్యల ఎక్స్ గ్రేషియా ప్రకటించగాలి . వంట శాలలో తగిన సిబ్బందిని నియమించుకోవాలి. విద్యార్థులకు నాణ్యమైన భోజనం తో పాటు మెరుగైన విద్యను గురుకుల విద్యార్థులకు అంచించాలి అని బీజేపీ, బి.ఆర్.ఎస్ ఎస్.ఎఫ్.ఐ , డీ.వై.ఎఫ్ వివిధ రాజకీయ నాయకులు, తల్లి దండ్రులు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఈ సంఘటనకు కారకులుగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి. వెంకటేశం ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జరీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరా రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చనబోయిన దేవేందర్, బీజేపీ నాయకులు భాస్కర్ నర్సింహా, జక్కర్తి భిక్షం, వంగరి రఘు, బి.ఆర్.ఎస్ నారాయకులు నర్రీ నర్సింహా, నలపరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల పోటీలకు జోనల్ కమిషనర్ ను ఆహ్వానించిన కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి డిసెంబర్ 19 వెలుతురు:**
నెహ్రూ యువ కేంద్ర ( మేరా యువభారత్ ) రంగారెడ్డి శాఖ ఆధ్వర్యంలో రేపు బి కే మైదానం అల్విన్ కాలనీలో నిర్వహించిచే క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కేంద్ర ప్రభుత్వ అధికారిక లేఖను ఎన్వైకే సభ్యులు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చోహన్ కు అందజేసి గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి ఉన్న యువత క్రీడ పోటీలలో పాల్గొనాలని అన్నారు. అబ్బాయిలకు వాలీబాల్, అమ్మాయిలకు కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నాం అన్నారు. యువత చెడు దారిన పోకుండా ఉండడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో పాల్గొనాలని ఆసక్తి ఉన్న యువతి యువకులు 8008000724 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ ఫోర్స్ అధ్యక్షులు బింగి రాములు, సంపత్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జీవితంలో స్థిరపడినట్ల

**- హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్**

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 19:**
విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జీవితంలో స్థిరపడినట్లే అని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ పల్స నాగరాజు గౌడ్ అన్నారు, అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని నాగరాజు గౌడ్ తెలిపారు, గురువారం హయత్ నగర్ మండలం కుంట్లూరు గ్రామంలో జరిగిన పాఠశాల క్రికెట్ పోటీ కార్య క్రమం కు ఎస్ హెచ్ ఓ నాగరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని. అలాగే క్రీడలల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం తో పాటు ఉదోగ్య అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే క్రీడాలు ఆరోగ్యం విషయంలో కూడా చాలా అవసరమని నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల విద్యార్థులు. యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.



# కొడంగల్‌లో మెడికల్ కాలేజీ

- వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం
- కౌన్సిల్‌లో ఆరోగ్య శాఖ మంత్రి వెల్లడి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ తెలిపారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఆరోగ్యరంగానికి సంబంధించి శాసన మండలిలో సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్‌ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామన్నారు. అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500లకు పైగా డయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామన్నారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్‌ఆర్‌ను కూడా రిక్రూట్ చేస్తామన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. అలాగే, రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులు అని మంత్రి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో 90 శాతం ట్రీట్‌మెంట్ జిల్లాల్లోనే అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఐవీఎఫ్ సేవలను విస్తరిస్తాం

- హైదరాబాద్‌లో మరో సెంటర్ ఏర్పాటు చేస్తాం
- శాసన మండలి క్వశన్ హవర్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడి

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
మన రాష్ట్రంలో సంతానలేమి సమస్య తీవ్రంగా ఉంది. తాజా అధ్యయనాల ప్రకారం రాష్ట్రంలో 26 శాతం మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు.సంతానం కోసం ఫర్టిలిటీ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. లక్షలు ఖర్చు చేసుకుంటున్నారు. మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. రాష్ట్రంలో 358 ప్రైవేట్ ఫర్టిలిటీ సెంటర్లు ఉన్నాయి. ప్రభుత్వ దవాఖాన్లలో ఫర్టిలిటీ సెంటర్లు, ఐవీఎఫ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని 2017లో అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. గాంధీ, పెట్లబుర్జు, వరంగల్ ఎంజీఎంలో ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాటుకు జీవో 520 విడుదల చేశారు. కానీ, సెంటర్ల ఏర్పాటు జరగలేదు. 2023 ఫిబ్రవరిలో మరోసారి జీవో విడుదల చేశారు. డాక్టర్లు, రీఏజెంట్స్, డ్రగ్స్, లేకుండానే 2023 అక్టోబర్‌లో గాంధీలో ఓ సెంటర్ ప్రారాంభించారు. అవసరమైన డాక్టర్లు, మందులు లేకపోవడం వల్ల ఒక్కరికి కూడా ఐవీఎఫ్ చేయలేదు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత గాంధీ హాస్పిటల్‌లోని ఐవీఎఫ్ సెంటర్‌లో ఎంబ్రయాలజిస్ట్, గైనకాలజిస్ట్, ఇతర డాక్టర్లను నియమించాం. అవసరమైన అన్ని రీఏజెంట్స్, మెడిసిన్స్ పంపిణీ చేశాం. ఏఆర్టీ యాక్ట్ ప్రకారం అనుమతులు తీసుకొచ్చి, అక్టోబర్ 15వ తేదీన గాంధీలో ఐవీఎఫ్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. పేట్లబుర్జు హాస్పిటల్‌లోనూ ఎంబ్రయాలజిస్ట్‌ను నియమించాం. అవసరమైన రీఏజెంట్స్ అందజేసి, అక్కడకూడా ఐవీఎఫ్ సేవలను ఈ నెల 9 నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినం. ఫాలిక్యులర్ స్టడీ, ఐయూఐ, ఐవీఎఫ్ వంటి అన్ని సేవలు అందిస్తున్నాం. వరంగల్ ఎంజీఎంలోనూ ఐవీఎఫ్ సెంటర్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయి. సమస్య తీవ్రత దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా ఐవీఎఫ్ సేవలను విస్తరించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. హైదరాబాద్‌లో మరో సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం.

# సంచలన ఫోటోలు విడుదల చేసిన కేటీఆర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో , డిసెంబర్ 19:**
ఫార్ములా-ఈ కంపెనీ కో ఫౌండర్ మరియు చీఫ్ చాంపియన్షిప్ ఆఫీసర్ ఆల్బర్ట్ లాంగోను డిసెంబర్ 13న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కలిసినట్లుగా బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్ములా ఈ కంపెనీ కో ఫౌండర్ తో కలిసి ఉన్న ఫోటోలను గురువారం నాడు కేటీఆర్ మీడియా కు విడుదల చేశారు, కాగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ ఫోటోలను బయట పెట్టలేదని కేటీఆర్ విమర్శించరు, అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ఫార్ములా ఈ కో ఫౌండర్ తో ఉన్న ఫోటోలు ఇప్పటివరకు మీడియాకు విడుదల చేయకుండా దాచిపెట్టిన సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు ,



# అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ది

- అంబేద్కర్ ను ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్...
- అంబేద్కర్ ను గౌరవిస్తూ, ఆయన ఆశయాల కోసం కృషి చేస్తుంది బిజెపి...
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....



**కరీంనగర్ వెలుతురు డిసెంబర్ 19:**
కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా నిన్నటి రోజున అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిందేవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహానీయుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీయాలు దేశ ప్రజలందరికీఅర్థమవుతున్నాయని, వారి ఆందోళన , నిరసన కార్యక్రమాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు ,గుంజేటి శివ,కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచేర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్,రతన్,శేకర్,ఆవుదుర్తి శ్రీనివాస్,తనుకు సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీ అప్పుల దాహం ఇంకెన్నాళ్లు....?

**ప్రజలు చెమటోడ్చి శక్తికి మించి పన్నులు కడుతుంటే అడ్డగోలుగా అప్పులు చేస్తారా?**

**మిమ్మల్ని నమ్మి ఓటేసిన పాపానికి రూ.8 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయిస్తారా?**



- అప్పులకు వడ్డీలు కట్టేందుకు కొత్తగా అప్పులు తీసుకోవడం అత్యంత దారుణం
- చేసిన తప్పిదాలను ఒప్పుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సభ సాక్షిగా సమర్థించుకుంటారా?
- కర్రు కాల్చి వాత పెట్టినా బీఆర్ఎస్ కు బుద్ధి రాలేదు
- కాంగ్రెస్ సైతం బీఆర్ఎస్ బాటలోనే నడుస్తోంది
- బీఆర్ఎస్ ను మించి కాంగ్రెస్ అప్పులు చేస్తోంది
- అప్పుల సాకుతో 6 గ్యారంటీలను ఎగ్గొట్టాలనుకుంటోంది
- మేధావులు, ఉద్యమకారులారా... కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరును ఎండగట్టండి
- సంక్రాంతి తరువాత బీజేపీ పక్షాన ఉద్యమాలను ఉద్ధృతం చేస్తాం
- కాంగ్రెస్ మెడలు వంచి 6 గ్యారంటీలను అమలు చేయిస్తాం....
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 19:**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుండి నేటి వరకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు చేసిన అప్పులు, తప్పిదాల ఫలితంగా రాష్ట్రం ఏ విధంగా దివాళా తీసిందో శాసనసభ సాక్షిగా గురువారం రోజున బయటపడింది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రూ.6 లక్షల 71 వేల 756 కోట్లు అప్పు చేసినట్లు ప్రభుత్వమే ప్రకటించింది. అదే సమయంలో ఏడాది పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1 లక్షా 27 వేల కోట్లకుపైగా అప్పులు చేసినట్లు కూడా అసెంబ్లీ సాక్షిగా వెల్లడైంది. ఈ రెండు పార్టీలను గెలిపించి అధికారం కట్టబెట్టిన పాపానికి రూ. 8 లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారు. ప్రజల చేతికి చిప్ప అందించారు.

ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ ఈ రెండు పార్టీల స్వార్థ ప్రయోజనాలు, దివాళాకోరు విధానాలవల్ల చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే కొత్తగా మళ్లీ అప్పులు తీసుకునే దుస్థితి ఏర్పడటం అత్యంత బాధాకరం. దివాళా తీసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సాకుగా చూపి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు సిద్దమైంది. వాస్తవానికి అధికారంలోకి రావడానికి ముందే తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం బాగోలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అనేక సభల్లో చెప్పారు. అయినప్పటికీ 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయడంతోపాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని అమలు చేసి తీరుతామని ప్రకటించారు. తీరా అధికారంలోకి వచ్చాక అప్పులను సాకుగా చూపి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దాటవేత ధోరణిని అవలంబించడం సిగ్గు చేటు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే బీఆర్ఎస్ బాటలోనే నడుస్తున్నట్లు స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కన్పిస్తోంది.

రాష్ట్ర ప్రజలు ఇప్పటికే తమ తాహతుకు మించి వివిధ రూపాల్లో పన్నులు చెల్లిస్తున్నారు. చెమటోడ్చి సంపాదించిన సొమ్ములో పన్నులు చెల్లిస్తూ రాష్ట్రానికి ఆదాయం సమకూరుస్తుంటే కస్టోడియన్ గా ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సక్రమంగా వినియోగించాల్సిన పాలక పక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి ప్రజలపై మోయలేనంత భారం మోపడం సిగ్గు చేటు. చేసిన తప్పిదాలను అంగీకరించి, ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి... సిగ్గు లేకుండా అప్పులు చేయడం కరెక్టేనని అసెంబ్లీ సాక్షిగా సమర్థించుకోవడం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతల బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కర్రుకాల్చి వాతపెట్టినా బుద్ధి రాకపోవడం ఆ పార్టీ నేతల తీరుకు నిదర్శనం.

కాంగ్రెస్ ప్రభుత్వ తీరును చూస్తుంటే... అప్పులు తీసుకోవడంలో బీఆర్ఎస్ పార్టీని మించి పోయింది. ఒక ఏడాదిలోనే రూ.1,27 వేల కోట్లకుపైగా అప్పులు తీసుకుందంటే...మిగిలిన నాలుగేళ్ల కాలాన్ని కలిపి రూ.6 లక్షల కోట్లకుపైగా అప్పులు తీసుకునే పరిస్థితి కళ్లముందే కన్పిస్తోంది. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం ఊహించనంతగా ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడే ప్రమాదముంది. ఈ అప్పులను తీర్చడానికి ప్రజలపై మోయలేనంతా పన్నుల భారాన్ని వేసే ప్రమాదముంది.

ఈ పరిస్థితి రాకుండా ఉండాలంటే రాజకీయాలకు అతీతంగా మేధావులు, ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులతోపాటు తెలంగాణ శ్రేయస్సు కాంక్షించే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరును ఎండగట్టాలని భారతీయ జనతా పార్టీ పక్షాన కోరుతున్నా. ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతం చేసి రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలుకాకుండా ఉండేందుకు, రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారంటీలను అమలు చేయించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో సంక్రాంతి తరువాత ఉద్యమాలను ఉద్ధృతం చేస్తాం.

# సహజీవనం తప్పుడు విధానం

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 19 ( వెలుతురు):**
సహజీవనం తప్పుడు విధానమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకమన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో.. సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. బ్రిటన్‌లో అతి పెద్ద సమస్య సహజీవనమే అని, పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవల బ్రిటీష్ పార్లమెంట్ వెళ్లినప్పుడు అక్కడ తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లి చేసుకోకపోతే, అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే, వాళ్ల భవిష్యత్తు ఏంటి ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళ్తే, అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించినట్లు తెలిపారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటుందని, కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు, 1000 మంది పురుషులు ఉంటే, అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషుల అర్హులని ఆయన అన్నారు. ఆదర్శ భారత దేశంలో విడాకుల్ని బ్యాన్ చేయాలన్న దాన్ని ఆయన ఖండించారు. సహజీవనం మంచిది కాదన్నారు. సేమ్ సెక్స్ మ్యారేజ్‌ను వ్యతిరేకిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టుకు చెందిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే.



# ఏమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో లోవోల్టేజ్ సమస్య సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ 25 హెచ్పి తో పరిష్కారం

- మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు యాదవ్

**మునుగోడు వెలుతురు డిసెంబర్ 19:**



లో వోల్టేజ్ సమస్యతో ఇండ్లకు ఇబ్బందిగా ఉన్నందున రాజగోపాల్ రెడ్డి గారి సహకారంతో మంజూరు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ 25 హెచ్పి చేయబడింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు శివాలయం చైర్మన్ విజేందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య మక్కెన అప్పారావు గారు మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య గారు జీడిమెట్ల రామలింగయ్య జాల రాములు బోయిని యాదయ్య వీరమల్ల అశోక్ దాం శంకర్ ఎడ్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు



## బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం

- తీరంవైపు దూసుకుని వస్తున్న తుఫాన్
- తమిళనాడు, కోస్తాలకు భారీ వర్షసూచన

**విశాఖపట్టణం,డిసెంబర్19( వెలుతురు):**
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తుంది. ఇది తీవ్ర అల్పపీడనంగా రూపాంతరం చెందింది. రాబోయే 24 గంటల్లో వాయవ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనుంది. తర్వాత కోస్తా తీరం వెంబడి కదలనుంది. దీని ప్రభావంతో శుక్రవారం వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు కురవొచ్చు. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. వాతావరణ మార్పుల ప్రభావం రాష్ట్రంలో తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. పలు జిల్లాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారింది. వాతావరణ పరిస్థితుల మేరకు నవంబరు, డిసెంబరులో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటతాయని వాతావరణ నిపుణులు పేర్కొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు తమిళనాడులో, తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు మన రాష్ట్రంలో దాటుతున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరున అండమాన్ సమీపంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని ఐరోపాకు చెందిన మోడల్ సూచిస్తోంది.బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని.. ముఖ్యంగా కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం పేర్కొంది.. నైరుతి బంగాళాఖాతం దాన్ని అనుకోని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోందని.. రానున్న 24 గంటల్లో వాయువ్య దిశగా పయనిస్తోందని.. దీని ప్రభావంతో నెల్లూరు నుంచి విజయనగరం జిల్లా వరకు కోస్తా అంతటా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.. ఈ సమయంలో తీరం వెంబడి 35- 45 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.. ఇక, కళింగపట్నం నుంచి మచిలీపట్నం వరకు అన్ని పోర్టులకు 3వ నంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసింది.. ఈ సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.. మరో 48 గంటలపాటు ఆంధ్రప్రదేశ్‌లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది.

# రాజధాని అమరావతే

## చిక్కుముడులకు పరిష్కారం...

**విజయవాడ, డిసెంబర్ 19, వెలుతురు:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణంలో సాంకేతికంగా ఉన్న చిక్కుముడులను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తోంది. అమరా వతి చుట్టూ అల్లుకున్న వివాదాలను పరిష్కరించేలా చర్యలు ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధానిగా అమరావతి మాత్రమే ఉంటుందని సుప్రీం కోర్టులో అఫిడవిట్ సమర్పించింది.అమరావతి నిర్మాణం చుట్టూ వైసీపీ ప్రభుత్వం సృష్టించిన న్యాయపరమైన వివాదాలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా పరిగణించడంతో పాటు రాష్ట్ర రాజధాని అమరావతిని కొనసాగించా లనే నిర్ణయానికి వచ్చినట్టు సుప్రీం కోర్టుకు వివరించింది. మూడు రాజధానుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఏపీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ జగన్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలైంది. దీంతో వివాదాన్ని ముగించాలని ఎన్డీఏ భావిస్తోంది.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవిష్యత్తులో అమరావతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా రాజధానిని ఖరారు చేసేలా అడుగులు వేస్తున్నారు. సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాన్ని పరిష్కరించిన తర్వాత రాజధానిని సాధికారికంగా ప్రకటించేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాజధాని మాస్టర్ ప్లాన్ అమలు చేయడంతో పాటు భూసమీకరణలో నిర్మాణం కోసం భూములిచ్చిన రైతులకు చట్టపరంగా నెరవేర్చాల్సిన హామీ ప్రకారం అమరావతిని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో గత ప్రభుత్వ దాఖలు చేసిన పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.రాజధాని నిర్మాణంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధి. భూములుచ్చిన రైతులకు భాగంగా అభివృద్ధి చేసిన ప్లాట్లను అన్ని రకాల మౌలిక వసతులతో మూడేళ్లలో పూర్తి చేస్తామని సుప్రీం కోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీ రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ నిర్ణయంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పుతోపాటు, సుప్రీంకోర్టు జారీ చేసే ఆదేశాలకు కట్టుబడి ఉంటామని పేర్కొంది. రాజధాని విషయంలో నెలకొన్న సందిగ్ధతకు ముగింపు పలికేలా, ఇప్పటికే జరిగిన జాప్యం, నష్టాన్ని, రైతులు, రాష్ట్ర ప్రజల న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణ ముగించాలని కోరింది.అమరావతి రాజధాని అంశానికి సంబంధించిన కేసుల విచారణ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం 16 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది.సచివాలయం కోసం శాశ్వత భవనాలు సిద్ధమైన తరువాత ప్రస్తుతం ఉన్న భవనాలను ఇతర అవసరాల కోసం వినియోగిస్తామని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. హైకోర్టు న్యాయ మూర్తులు, మంత్రులు, అఖిలభారత సర్వీస్ అధికారులు, ఎమ్మె ల్యేలు, ఎమ్మెల్సీల నివాసాల కోసం 2018-19లోనే భవన నిర్మాణాలు ప్రారంభమయ్యాయని సీఎస్ వివరించారు.
ఏపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఏముందంటే..: ఏపీ ప్రభుత్వం 2014లో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి అధారిటీ చట్టాన్ని చేసి ఏపీసీఆర్డీఏని ఏర్పాటు చేసింది. గవర్నర్ ఆమోదముద్రతో ఆ చట్టాన్ని 2014 డిసెంబర్ 30న గెజిట్లో ప్రచురించారు. విజయవాడ, గుంటూరు నగరాల మధ్య కృష్ణా నదివెంబడి ఉన్న 24 రెవెన్యూ గ్రామాల్లో 53,748 ఎకరాల విస్తీర్ణాన్ని రాజధాని నగర ప్రాంతంగా గుర్తించి 2014 డిసెంబర్ 30న జీఓ ఎంఎస్ నం.254ను విడుదల చేశారు. సీఆర్డీఏ చట్టంలోని సెక్షన్ 3(3)ప్రకారం మొత్తం 122 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రాజధాని ప్రాంతంగా గర్తించారు. ఆ తర్వాత 2015 జూన్ 9న విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం. 141లో రాజధాని ప్రాంతాన్ని 122 చ.కి.మీ.కి బదులుగా 217 చ.కి.మీలుగా సవరించారు. అమరావతి రాజధాని మాస్టర్ ప్లాన్ చట్టంలోని సెక్షన్ 39 ప్రకారం 2016 ఫిబ్రవరి 23న ప్రచురించింది. మాస్టర్ ప్లాన్?లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కొన్ని హామీలు ఇచ్చింది.
అమరావతిని కేవలం ప్రభుత్వ పరిపాలనా నగరంగానే కాకుండా ఆర్థిక కూడలిగా తీర్చి దిద్దుతామని రైతులకు హామీ ఇచ్చింది.అమరావతిలో కనీసం లక్ష నుంచి 1.5 లక్షల మంది నివసించేలా ఒక్కోటి వెయ్యి ఎకరాల్లో 27 టౌన్‌షిప్‌లను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని ప్రణాళికలో పేర్కొన్నారు. ప్రతి టౌన్ షిప్ 250 ఎకరాల చొప్పున నాలుగు భాగాలుగా విభజించి అక్కడ నివాస ప్రాంతాలకు నడిచి వెళ్లేంత దూరంలో ప్రాథమిక పాఠశాల, షాపింగ్ ఉండేలా చూస్తామని వివరించారు.కృష్ణానదికి అభిముఖంగా సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసి, అక్కడ అన్ని ముఖ్యమైన కార్పొరేట్, ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని నిర్ణయించింది. 2016 ఫిబ్రవరి 23న ప్రకటించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేస్తుందని నవ నగరాల ఇతివృత్తంతో దశల వారీగా 2050 వరకు ఈ ప్రక్రియ సాగుతుందని సీఎస్ అఫిడవిట్‌లో వివరించారు. భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలు, అవకాశాలపై ఆధారపడి ఈ ప్రక్రియ కొనసాగుతుందని సుప్రీంకోర్టు ఇచ్చే తదుపరి ఆదేశాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంటుందని కూటమి ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కోర్టు ముందున్న ఎస్ఎల్పిపై విచారణ ముగించాలని కోరింది. ఈ పిటిషన్‌పై నేడు చీఫ్ జస్టిస్ విచారణ జరపనున్నారు.

## తమ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తాజా మాజీ సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ

***అసెంబ్లీ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్ లో కలిసిన వినతి పత్రాన్ని అందించిన సుర్వి యాదయ్య గౌడ్***

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 19:**
అసెంబ్లీ ఆవరణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని తన ఛాంబర్ లో కలిసిన తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తాజా మాజీ సర్పంచులు డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాలలో అభివృద్ధి పనులు చేసినట్లుగా అ పనులకు బిల్లులు రాక సంవత్సరాల తరబడి పెండింగ్ ఉన్న నేపద్యం లో రాష్ట్రంలో చాలామంది తాజా మాజీ సర్పంచులు వడ్డీలు చెల్లించలేక బాధతో సర్పంచుల కుటుంబాలు కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని యాదయ్య గౌడ్ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు, ఈ అసెంబ్లీ సమావేశల్లో తాజా మాజీ సర్పంచుల బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేసీ మాకు అండగా ఉండాలని భట్టి విక్రమార్క ను రాష్ట్ర మాజీ సర్పంచ్ లందరం వేడుకోటునమ్మని యాదయ్య గౌడ్ అన్నారు, అదేవిధంగా స్థానిక సంస్థ ఎన్నికలు జరిగే లోపే తాజా మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని ఈ అసెంబ్లీ సమావేశాలు ముగించే లోపే బిల్లులను అందజేయాలని భట్టి విక్రమార్క కోరారు, అలాగే తమ సమస్యలపై పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కోరారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య. రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ,మాట్ల మధు,కోశాధికారి పూదూరి నవీన్ గౌడ్ ,కార్యదర్శి మెడబోయిన గణేష్, కేశ బోయిన మల్లయ్య తదితర మాజీ సర్పంచ్ లు పాల్గొన్నారు,



## కాలం చెల్లిన వాహానాలపై దృష్టి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 19, వెలుతురు:**
వస్తువుకైనా.., వాహనానికైనా.., చివరికి మనిషికైనా ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది కదా.. సరే మనిషిని పక్కన పెడితే వాహనాల ఎక్స్‌పైరీ డేట్ ఎప్పుడో ఎందుకో తెలుసా.. ఆ తర్వాత కూడా వాడితే ఏమవుతుందో తెలిస్తే వెంటనే వాటిని విడిచిపెడతారు. అయితే గతంలో అయితే అలానే జరిగేది. కానీ ఇప్పుడు అలా కాదు. వీటిని తిరిగి ఇచ్చి మరో బైక్ పై రాయితీలను పొందవచ్చు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ స్పెషల్ ఫోకస్ పెట్టింది. షోరూం నుంచి బయటకు వచ్చిన తర్వాత 15 ఏండ్లు పూర్తయిన వాహనాలను కాలం చెల్లిన వాహనాలుగా పరిగణిస్తారు. వీటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు వస్తాయి. ఈ విషయంపై ఇటీవల అధికారులు ఆర్టీఏ కార్యాలయాలతో పాటు ప్రధాన కూడళ్లలో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. కాలం చెల్లిన వాహనాలపై ఆర్టీఏ ప్రత్యేక దృష్టి పెట్టింది. 15 ఏం డ్లు నిండిన వాటిని స్వచ్ఛందంగా స్క్రాపింగ్ చేసుకుంటే రాయితీలు పొందచ్చునని ఆర్టీఏ కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లాంటి మహా నగరంలో ఎక్స్ పైరీ వెహికిల్స్ వేలాదిగా ఉన్నాయని గణాంకాలు చెప్తున్నారు. ఇవన్నీ రోడ్లపై చక్కర్లు కొడుతూ పొల్యూషన్ పెంచుతున్నాయి.కాలం చెల్లిన వాహనాలు రోడ్లపైకి రావడం వల్ల చాలా ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. వీటితో ముఖ్యంగా పర్యావరణం కలుషితం అవుతుంది. కాలుష్యం పెరుగుతుంది. 15 ఏళ్ల వాహనం అంటే ఇంజిన్ మొత్తం మరమ్మతుకు గురవుతుంది. ఈ విధంగా ఇంజిన్ నుంచి పొగలు వచ్చి వాయు కాలుష్యం ఏర్పడుతుంది. ఇక అధిక శబ్ధం చేస్తుంది కాబట్టి శబ్ద కాలుష్యం కూడా ఉంటుంది. ఆ తర్వాత బ్రేకులు పరిగా పడక తోటి వాహదారులు, బాటసారులను కూడా ఢీ కొనే ప్రమాదం ఉంటుంది. కాబట్టి కాలం చెల్లిన వాహనాన్ని స్క్రాప్ కు పంపించాలని అధికారులు ఆదేశిస్తూనే ఉన్నారు.కాలం చెల్లిన వాహనాల విషయంలో అధికారులు తనిఖీల్లో కొన్ని పట్టుబడుతు న్నాయి. ఇందులో చాలా వరకు స్కూల్ బస్ లు, కార్లు, బైకులు ఉంటుంటున్నాయి. గడువు ముగిసినా ఇంకా ఇవి రోడ్లపై కనిపిస్తూ నే ఉన్నాయి. అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీలు నిర్వహిస్తూ పట్టుకుంటూ ఫైన్లు వేస్తున్నారు. స్క్రాపింగ్ ఉపయోగాల ను కూడా వివరిస్తున్నారు. ట్రాన్స్ పోర్ట్ కు సంబంధించిన వాహనా లు 20ఏండ్ల లోపు స్క్రాప్ చేస్తే.. ఏటా పన్నుపై 10 శాతం రాయితీ కలుగుతుంది. సొంత వాహనం 15 ఏండ్ల తర్వాత స్వచ్ఛందంగా స్క్రాప్ కు వస్తే సర్టిఫికెట్ ఆఫ్ డిపాజిట్ వర్తిస్తుంది. దీనిలో భాగంగా రెండేళ్లలోపు అదే విలువ గల వాహనం కొంటే మోటార్ వెహికిల్ (ఎంవీ) ట్యాక్స్‌లో మినహాయింపు వస్తుంది. ఈ అంశాలపై వాహనదారులకు విరివిగా అవగాహన కల్పిస్తున్నారు.

## మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదం

- ప్రముఖ సీని నటుడు, నిర్మాత రాంకీ
- రిషి మ్యూజికల్ ఈవెంట్స్ మూడవ వార్షికోత్సవ వేడుకలు

**వెలుతురు, సిటి కల్చరల్ :**
మానసిక ఉల్లాసానికి సంగీతం దో హదపడతాయని ప్రముఖ సినీ నటుడు, నిర్మాత రాంకీ అన్నారు. రిషి మ్యూజికల్ ఈవెంట్స్ తృతీయ వార్షికోత్సవ వేడుకలు చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతి థిగా రాంకీ పాల్గొని జ్యోతి ప్రజ్వల న చేసి కార్యక్రమాన్ని ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ఈసీ మ్యూజికల్ ఈవెం ట్స్ సంస్థ అధ్యక్షురాలు యోగిత అక్కిరాజు మూడు సంవత్సరాల కాలంలోనే అనేకమంది గాయకు లను తమ సంస్థ ద్వారా ప్రోత్సహిం చడం అభినందనీ యమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాల ను నిర్వహించి కళా రంగానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. వంశి సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ వంశీ రామరాజు మాట్లా డుతూ..రిషి మ్యూజిక్ సంస్థ అనేక కార్యక్రమాలను నిర్వహించి కళాకా రులను ఎంతో ప్రోత్సహించడం అ భినందనీయం అన్నారు. ఈ సంద ర్భంగా ప్రముఖ గాయకులు రామ కృష్ణ, కొమ్మరాజు ప్రసాద్ ను సన్మా నించారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరంలో రిషి మ్యూజికల్ ఈ వెంట్ నిర్వహించనున్న ప్రోగ్రాం క్యా లెండర్ ను అతిథుల చేతుల మీదు గా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ పిబి గుడూరు శ్రీనివాస్ (యూఎస్ఏ), లిటిల్ మ్యూజిక్ అకాడమీ చైర్మన్ కొమండూరి రా మాచారి, ప్రముఖ గాయకుడు త్రినాధరావు, మల్లెల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షురాలు మల్లెల వసుంధర, ప్రముఖ సం ఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత ఇందు నయన, సినీ నేపథ్యగా యని కీర్తి పాల్గొన్నారు. ప్ర ముఖ గాయని యోగితా అక్కిరాజు నిర్వ హణలో గాయని, గాయకులు ఆల పించిన సినీ గీతాలు అలరించాయి.




# థియేటర్లలోనే ఇండియన్-3

కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ భారతీయుడు. శంకర్ దర్శకత్వంలో పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ ఫ్రాంఛైజీలో ఇప్పటికే ఇండియన్ కూడా వచ్చిందని తెలిసిందే. ఈ ఏడాది జులై 12న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకుల అంచనాలు అందుకోలేకపోయింది. వాయిదాల మీద వాయిదాలు పడి విడుదలైన సీక్వెల్ నిర్మాతలకు నష్టాలనే మిగిల్చడంతో ఇక మూడో పార్ట్ ఇండియన్ 3ని థియేటర్లలో కాకుండా నేరుగా ఓటీటీలో విడుదల కానుందంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఇండియన్ 2 అలాంటి నెగెటివ్ రివ్యూస్ వస్తాయని అస్సలు ఊహించలేదు. సరేనంటూ ముందుకెళ్లాను. నేను నా వర్క్‌ను నమ్ముతా. అదేంటో గేమ్ ఛేంజర్, ఇండియన్ 3 సినిమాలే చెబుతాయి. ఈ రెండు సినిమాలు తప్పకుండా థియేటర్లలో ఎంజాయ్ చేసే విధంగా ఉంటాయని ధీమా వ్యక్తం చేశాడు.

అంతేకాదు ఇండియన్ 3 థియేటర్లలో విడుదల కానుందని క్లారిటీ ఇచ్చేశాడు. దీంతో కమల్ హాసన్ అభిమానులు ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు. తాజా టాక్ ప్రకారం గేమ్ ఛేంజర్ విడుదలైన తర్వాత ఇండియన్ 3 ప్రమోషన్స్ కూడా షురూ చేయబోతుందట శంకర్ టీం. అంతేకాదు ట్రైలర్ కూడా త్వరలోనే థియేటర్లలో సందడి చేయబోతుందని ఇన్‌సైడ్ టాక్. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేసేలా ట్రైలర్ ఉండబోతుందట. ఇంకేంటి మరి తక్కువ టైంలోనే శంకర్ అభిమానుల కోసం రెండు సినిమాలు రాబోతున్నాయన్న మాట.






# ఆకట్టుకుంటున్న వెంకీ సాంగ్

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ కాంపౌండ్ నుంచి రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి వస్తున్నాం. అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన మీను సాంగ్ ప్రోమో నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. తాజాగా మేకర్స్ ఫుల్ లిరికల్ వీడియో సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో, ప్రణవి ఆచార్య పాడారు. మీనాక్షి చౌదరి వెంకీను ఫాలో అవుతూ సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంటోంది. వెంకీ నుంచి అభిమానులు కోరుకునే ఎలిమెంట్స్‌తో సాగుతున్న ఈ సాంగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలువబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే సాంగ్ లాంచ్ చేయగా.. మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ దూసుకెళ్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# క్రిష్‌తోపాటే నేను బయటకు వచ్చా

- డైలాగ్ రైటర్ సాయిమాధవ్ బుర్రా

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హరిహరవీరమల్లు. ఈ సినిమాకు మొదట టాలెంటెడ్ డైరెక్టర్ క్రిష్ దర్శకత్వం వహించాడని తెలిసిందే. కాగా ఈ చిత్రానికి పాపులర్ రైటర్ సాయిమాధవ్ బుర్రా డైలాగ్ రైటర్‌గా ఫైనల్ చేశారు మేకర్స్. అయితే పలు కారణాల వల్ల అనూహ్యంగా క్రిష్ ఈ ప్రాజెక్టు నుంచి బయటకు రాగా.. ఏఎం జ్యోతికృష్ణ డైరెక్టర్‌గా మారాడు. ఈ నేపథ్యంలో క్రిష్‌తోపాటే తాను కూడా ప్రాజెక్ట్ నుంచి బయటకు వచ్చానన్నారు పాపులర్ డైలాగ్ రైటర్ సాయి మాధవ్ బుర్రా. ఓ ఇంటర్వ్యూలో సాయి మాధవ్ బుర్రా మాట్లాడుతూ.. హరిహరవీరమల్లులో క్రిష్ ఉన్నంతవరకు నేను కూడా ఉన్నా. సినిమా నుంచి క్రిష్ బయటకు వచ్చిన తర్వాత ఆయనతోపాటు నేను కూడా వచ్చేశానన్నారు. హరిహరవీరమల్లు చాలా గొప్ప సబ్జెక్ట్ అని.. సినిమా ఎప్పుడెప్పుడు వస్తదా.. అని ఎదురుచూస్తున్నానన్నారు. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రంలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్న ఈ మూవీ రెండు పార్టులుగా రానుంది. పార్ట్ 1ను మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.





# మొగిలయ్య మృతిపై సీఎం రేవంత్ సంతాపం

బలగం సినిమాలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు, కుటుంబ విలువలను కండ్లకు కట్టినట్టు చూపించిన ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య మృతి పట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బేడ బుడగ జంగాల జానపద కళారూపం 'శారద కథల'కు బహుళ ప్రాచుర్యం కల్పించి, ఆ కళకే గొప్ప బలగంగా నిలిచిన మొగిలయ్య మరణం బడుగుల సంగీత సాహిత్య రంగానికి తీరని లోటని సీఎం పేర్కొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం మొగిలయ్య శారద తంబుర మీటుతూ, పక్కనే బుర్ర (డక్కి) వాయిస్తూ ఆయన సతీమణి కొమురమ్మ పలు చోట్ల ఇచ్చిన అనేక ప్రదర్శనలు వెలకట్టలేనివన్నారు. తెలంగాణ ఆత్మను ఒడిసిపట్టిన "బలగం" సినిమా చివర్లో వచ్చే మొగిలయ్య పాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బాధాకర సమయంలో పస్తం మొగిలయ్య సతీమణి కొమురమ్మతోపాటు వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మొగిలయ్య వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారని తెలిసిందే.

# తగ్గేదేలే..

## బేబీజాన్ ప్రమోషన్‌లో మంగళసూత్రంతో కీర్తిసురేష్

బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం బేబీ జాన్. నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది కీర్తిసురేశ్. డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచవాప్తంగా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది బేబిజాన్ టీం. కాగా కీర్తిసురేశ్ ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. వెడ్డింగ్ తర్వాత కూడా ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా పక్కా ప్రొఫెషనల్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. రెడ్ డ్రెస్‌లో టీంతో కలిసి కనిపించగా.. మెడలో మంగళసూత్రం స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మొత్తానికి పెళ్లి తర్వాత కూడా సినిమాల విషయంలో ఏ మాత్రం తగ్గేదే లే అంటూ చెప్పకనే చెబుతోందంటున్నారు నెటిజన్లు, అభిమానులు, ఫాలోవర్లు. అంతేకాదు పెళ్లి తర్వాత వస్తున్న హిందీ డెబ్యూ సినిమా సక్సెస్ అవ్వాలని విష్ చేస్తున్నారు.



# కీర్తిసురేష్ దంపతులతో విజయ్ దళపతి



నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటి కీర్తిసురేశ్ –ఇటీవలే ఆంథోని తటిల్‌తో వివాహబంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే.ఆంథోని తటిల్ హిందూ సంప్రదాయ పద్ధతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు. ఆ తర్వాత క్రిస్టియన్ సంప్రదాయంలో కూడా పెళ్లి చేసుకున్నారు. కొత్త జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తిసురేశ్ దంపతులకు ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. తాజాగా స్టార్ హీరో నవ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఫొటోలతోపాటు వెడ్డింగ్ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతోంది. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు కలర్‌ఫుల్‌గా మెరిసిపోతున్న ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో తో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. బేబిజాన్ కీర్తిసురేశ్‌కు హిందీలో తొలి సినిమా.

# ట్రిపుల్‌ఆర్ డాక్యుమెంటరీకి అడ్వాన్స్ ఓపెన్




దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. అగ్ర కథానాయకులు ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించగా బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ కథానాయికగా నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై వచ్చిన ఈ చిత్రం ఈ సినిమా 2021లో విడుదలై బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. అయితే ఈ సినిమా మేకింగ్ వీడియోను డాక్యుమెంటరీ రూపంలో తీసుకురాబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఆర్‌ఆర్‌ఆర్– బిహైండ్ అండ్ బియాండ్'అంటూ రాబోతున్న ఈ డాక్యుమెంటరీ డిసెంబర్ 20న నేరుగా ఎంపిక చేసిన మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో విడుదల కానుంది. అయితే ఇప్పటికే ఈ డాక్యుమెంటరీకి సంబంధించిన ట్రైలర్‌ను విడుదల చేయగా.. మంచి వ్యూస్ దక్కించుకుంది. అయితే రేపు ఈ డాక్యుమెంటరీ విడుదల కానుండగా.. బుక్ మై షోలో అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. వీటి టికెట్ ధరలు చూసుకుంటే.. రూ.200 నుంచి రూ.300 వరకూ ఉన్నాయి. మరోవైపు ఈ డాక్యుమెంటరీ రన్ టైం 1 గంట 38 నిమిషాలు ఉంది.

# అలాంటి అబ్బాయి కావాలి : రష్మిక

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉంది. 'పుష్ప–2' విజయోత్సాహంలో ఉన్న ఈ భామ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన



లైఫ్‌లోకి రాబోయే భాగస్వామి ఎలా ఉండాలో వివరించింది. జీవితంలోని ప్రతీ మలుపులో అతను తోడుండాలని, కష్టసమయంలో అండగా నిలబడాలని, అన్నివేళల్లో భద్రతనివ్వాలని చెప్పింది. రష్మిక మందన్న మాట్లాడుతూ 'స్త్రీ పురుష సంబంధాల్లో పరస్పర గౌరవం, నమ్మకం చాలా ముఖ్యమైన అంశాలు. ఒకరిపట్ల ఒకరికి గౌరవం ఉంటే జీవితాంతం కలిసి ఉండొచ్చు. కోపతాపాలకు దూరంగా అర్థం చేసుకునే సహృదయత కలిగి ఉండాలి. అలాంటి అబ్బాయే కావాలనుకుంటున్నా' అని చెప్పింది. జీవితానికి తప్పకుండా ఓ తోడు అవసరమని, మన కష్టాలను పంచుకునే వారు లేని జీవితాన్ని ఊహించలేమని రష్మిక మందన్న అభిప్రాయపడింది. ప్రస్తుతం ఆమె 'ది గర్ల్‌ఫ్రెండ్' 'రెయిన్‌బో' 'సికందర్' 'ఛావా' 'కుబేర' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్‌ఎస్ నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 19 (వెలుతురు):**
రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్‌ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్‌ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్



చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.

## ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి బీఆర్‌ఎస్ నేతలు

**హైదరాబాద్, డిసెంబర్ 19 (వెలుతురు):**
నిన్న ఆటో డ్రైవర్లకు మద్దతుగా ఖాకీ చొక్కాలతో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్‌ఎస్ నేతలు గురువారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆకుపచ్చ కండువాలతో అసెంబ్లీకి హాజరయ్యారు. రైతు సమస్యలపై మండలి, శాసన సభలో చర్చించాలంటూ బీఆర్‌ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాష్ట్రంలో రైతులకు పంట పెట్టుబడి సహాయం అందక, రుణమాఫీ కాక, అన్ని పంటలకు బోనస్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఈ యాసంగికి వానాకాలంతో కలిపి ఎకరాకు రూ.15 వేల చొప్పున పెట్టుబడి సహాయం అందించాలి. రూ.2 లక్షల వరకు రైతులందరికి రుణమాఫీ చేయాలని, అన్ని పంటలకు వెంటనే బోనస్ చెల్లించాలని కోరింది. ఈ నేపథ్యంలో రైతులకు మద్దతుగా శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యేలు ఆకుపచ్చ కండువాలతో సమావేశాలకు హాజరయ్యారు. కాగా, బీఆర్‌ఎస్ నేతలు రోజుకో సమస్యతో శాసనసభకు వస్తున్నారు.

## తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు - శ్రీనివాస్‌గౌడ్

**అమరావతి,డిసెంబర్ 19 (వెలుతురు):**



తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు. తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్ధిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.

## పెద్దపూర్ గురుకుల పాఠశాలలో విద్యార్థిని కరిచిన పాము

**జగిత్యాల,డిసెంబర్ 19 (వెలుతురు):**
జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో మరో విద్యార్థి పాము కాటుకు గురయ్యాడు. గురువారం ఉదయం ఎనిమిదో తరగతి చదువుతున్న యశ్వంత్ అనే విద్యార్థిని పాము కాటేసింది. దీంతో స్కూల్ ప్రిన్సిపల్ అతడిని కోరుట్ల దవాఖానకు తరలించారు. బుధవారం ఇదే స్కూల్‌లో ఓంకార్ అఖిల్ అనే విద్యార్థిని పాము కరిచిన విషయం తెలిసిందే. యశ్వంత్ ఉదయం నిద్రలేచేసరికి కాలుకు గాయమై ఉంది. దురదలు రావడంతో విషయాన్ని ప్రిన్సిపల్‌కు చెప్పాడు. దీంతో యశ్వంత్‌ను కోరుట్ల పట్టణంలోని దవాఖానకు తరలించారు. అక్కడ టెస్టులు చేయగా పాము కాటేసినట్లు తేలింది. ప్రస్తుతం అతనికి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఈ గురుకుల పాఠశాలలో పాములు ఆరుగురిని కాటేశాయి. వారిలో ఇద్దరు మృతి చెందారు. వరుస పాము కాటు ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 19 (వెలుతురు):**
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్‌ఎంసీ, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్‌ఎస్ తరఫున సవరణలు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తామని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావించకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.

## అమరావతిని త్వరగా నిర్మించే ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి..)
ఒప్పందాలు మొదలైన వాటిపై పరిశీలన జరుగుతోందన్నారు. అన్ని దిశలలో అభివృద్ధిని పర్యవేక్షిస్తూ, ఎటువంటి అంతరాయం లేకుండా పనులు కొనసాగిస్తామని ఆయన అన్నారు. అమరావతిని ఒక సమగ్ర నగరంగా, ఆధునిక వసతులతో కూడిన మల్టీ-డెమెన్షనల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేసినట్లు చెప్పారు. 31 వేల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్న ఆయన, ఈ నిధుల కోసం ఎలాంటి ఆర్థిక సమస్యలు రావని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ నుంచి 15 వేల కోట్లు, హడ్కో నుంచి 16 వేల కోట్లు మంజూరు అయ్యాయని అధికారులు తెలిపారు. ప్రపంచ బ్యాంక్ దీనికిఆమోదం తెలుపుతుందని భావిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అసెంబ్లీ నిర్మాణంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. దీంతోపాటు అసెంబ్లీ భవనాలు లోపల ఎలా ఉన్నాయనేది చూడాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజధాని నిర్మాణ పనులు మరో 30 రోజుల్లో ప్రారంభమవుతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదముద్రపడింది.. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్ నిర్ణయాలను వివరించారు.. జల్ జీవన్ మిషన్ పథకం అమలు జరగకపోవడం గత ప్రభుత్వం చేసిన నష్టానికి ఉదాహరణగా పేర్కొన్న ఆయన.. లక్ష నుంచి లక్షన్నరకి ప్రతిపాదనలు పంపించాయి కేరళ లాంటి చిన్న రాష్ట్రాలు సైతం జలజీవన్ మిషన్ కి.. కానీ, పరిశుభ్రమైన నీటికి లక్షలాది ప్రజలు దూరమయ్యారని తెలిపారు.. అయితే, 25 శాతం కంటే తక్కువ పనులు 11,400 కోట్లు.. వాటికి రీటెండరింగ్ జరుగుతుంది.. వాటికి కేబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు.. డోన్, ఉత్థానం, పులివెందులలో పనులు ప్రారంభించడానికి అనుమతులు ఇచ్చింది.. స్థిరమైన నీటి వనరులు వినియోగం ద్వారా త్రాగునీటి వసతి ఇవ్వాలన్నది జల్ జీవన్ మిషన్ ఉద్దేశం అన్నారు..ఇక, ఇప్పటి వరకూ డోలాయమానంలో ఉన్న అమరావతికి వరల్డ్ బ్యాంకు, ఏడీబీ నిధులు ఇచ్చాయి.. 45 ఇంజనీరింగ్ పనులు 33,137 కోట్లతో పూర్తి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.. గ్రామకంఠ భూముల సర్వే, రికార్డింగ్ లో 48,899 సబ్ డివిజన్ చేయడానికి అర్జీలు వచ్చాయి.. వాటికి ఫీజు రాయితీ ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపిందన్నా యన.. వరదల్లో ముంపుకు గురైనవారి రుణాలపై యూజర్ ఛార్జీలు ఎత్తివేయడానికి, రుణాలు రీషెడ్యూల్ చేయడానికి మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. మార్క్ ఫెడ్ కు 1000 కోట్ల అదనపు రుణాన్ని పొందేందుకు ఆమోదం లభించింది.. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులకు రీటెండరింగ్ కు కేబినెట్ ఆమోదించింది.. హంద్రీనీవా కింద పుంగనూరు బ్రాంచి కెనాల్ కు పాత రేట్ల ప్రకారమే చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ తో ఔ÷ఖఅ జాయింట్ వెంచర్ కు కేబినెట్ ఆమోదం తెలిపింది.. 1.06 లక్షల ఉపాధి అవకాశాలు ఈ జాయింట్ వెంచర్ ద్వారా వస్తాయన్నారు.. మరోవైపు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించనున్నాం.. 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీల్లో ఈ పథకం అమలుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు మంత్రి పార్థసారథి.. ఈ పథకాన్ని పునరుద్ధరించడం వల్ల 1.4 లక్షల మంది విద్యార్థులు ఉపయోగపడుతుందన్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, కేజీబీవీ, రెసిడెన్షియల్ స్కూళ్లకు పుస్తకాల సరఫరాకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.. ప్రభుత్వ కాలేజీలలో సైతం జేఈఈ వంటి పరీక్షలకు కావాల్సి ఏర్పాటు చేస్తాం అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కేబినేట్‌లో ప్రధానంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణం కోసం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం. మూడేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. హడ్కో ద్వారా రూ.11వేల కోట్లు రుణం తీసుకునేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ ద్వారా రూ.5వేల కోట్ల రుణానికి ఆమోదం అభించింది. 45 పనులకు రూ.33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతి ఇచ్చారు. బుడమేరు, పది జిల్లాల్లోని వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు ఆమోదం ఇచ్చారు. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం ఇచ్చారు. పోలవరం ఎడమ కాల్వ రీటెండర్‌కు అనుమతి ఇచ్చారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం తెలిపింది. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్‌టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేస్తారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌ల ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించేందుకు ఆమోదం. 1.41 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ది కలుగుతుందని మంత్రి పార్థసారథి వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై దేశవ్యాప్త ఉద్యమం

- **కాంగ్రెస్ నేతలు ఖర్గే, రాహుల్ ప్రకటన**

**న్యూఢిల్లీ,డిసెంబర్19(వెలుతురు):**



భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అవమానించారని, అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పునరుద్ఘాటించారు. ఈ వ్యవహారంపై దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. దిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే, రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు.'అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశాం. అది జరగదని మాకు తెలుసు. అందుకే నిరసనలు చేపట్టాం. అంబేడ్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల అంశం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు భాజపా ఇతర అంశాలను లేవనెత్తుతోంది. భాజపా ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారు. నన్ను నెట్టారు. నేను బ్యాలెన్స్ తప్పి కింద పడ్డాను' అని ఖర్గే అన్నారు. భాజపా-ఆరెస్సెస్ ఆలోచన రాజ్యాంగానికి, అంబేడ్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు గాను అమిత్ షా క్షమాపణలు చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, అదానీ వ్యవహారంపైనా తమ డిమాండ్‌ను లేవనెత్తుతామన్నారు.

# మరోమారు హైడ్రా దూకుడు

- **అల్కాపురి టౌన్‌షిప్‌లో అక్రమ షట్టర్ల కూల్చివేత**



**హైదరాబాద్,డిసెంబర్19(వెలుతురు):**
అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మణికొండ మున్సిపాలిటీలో దూకుడు పెంచింది. హైదరాబాద్ మణికొండలోని అల్కాపురి టౌన్‌షిప్‌లో హైడ్రా చర్యలు చేపట్టింది. మార్నింగ్ రాగా అపార్టుమెంట్‌లో నిబంధనలకు విరుద్ధంగా షట్టర్లు వేసి దుకాణాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు షట్టర్లను తొలగించారు. దీంతో హైడ్రా, పోలీసులను మార్నింగ్ రాగా అపార్టుమెంట్ వాసులు అడ్డుకున్నారు.గత నెల 27న మణికొండ మున్సిపల్ అధికారులు ఇక్కడి వారికి నోటీసులు ఇచ్చారు. 7 రోజుల్లో షట్టర్లు తొలగించాలని అందులో పేర్కొన్నారు. నోటీసులకు స్పందించక పోవడంతో తాజాగా గురువారం షట్టర్లను తొలగించారు. ఇందుకు హైడ్రా సాయం తీసుకున్నారు. అల్కాపురి కాలనీ లోని ఓ అపార్ట్‌మెంట్‌లో కమర్షియల్ షెట్టర్స్ ను అధికారులు తొలగించారు . రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకుని కమర్షియల్‌గా వ్యాపార సముదాయాలు నడిపిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో గత వారం హైడ్రా కమిషనర్ రంగనాథన్ అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ అదేశాల మేరకు అక్రమంగా నడుస్తున్న వ్యాపార సముదాయాలను గురువారం తొలగించారు. ఈ క్రమంలో అధికారులకు వ్యాపారస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మణికొండ మునిసిపాలిటీకి లక్షల రూపాయలు కమర్షియల్ ట్యాక్స్ చెల్లించామని, ఎలా కూల్చివేస్తారంటూ వ్యాపా రుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ బాడా వ్యక్తి ఒత్తిడి మేరకు కూల్చివేతలు చేసారంటూ వ్యాపారుల ఆందోళన చేపట్టారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారంటూ వ్యాపారులు మండిపడ్డారు. అల్కాపురి కాలనీలోని ఓ అపార్ట్ మెంట్‌లో అధికారులు కమర్షియల్ షెట్టర్స్ తొలగింపుపై హైడ్రా కమిషనర్ రంగనాథన్ స్పందించారు... వ్యాపారస్తులు హైడ్రా కమిషనర్‌పై చేస్తున్న వాఖ్యలను ఖండించారు. పనికి మాలిన మాటలను వాస్తవాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటి వెనుక స్థానిక బిల్డర్ ఉన్నారని అన్నారు. మేము వివరంగా పత్రికా ప్రకటనను విడుదల చేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు.

## ఫెడ్ దెబ్బకు భారీగా పడిపోయిన రూపాయి

- **డాలర్‌తో పోలిస్తే 85కు చేరిన విలువ**
- **దిగుమతులు, విద్యార్థులపై తీవ్ర ప్రభావం**



**ముంబయి,డిసెంబర్19(వెలుతురు):**
మరోమారు రూపాయి విలువ దారుణంవగా పడిపోయింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 85కు చేరుకుంది. ఇంతగా పతనం కావడం ఇదే మొదటిసారి. దీంతో దిగుమతులు, విదేశాలకు వెళ్లే విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడనుంది. మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా క్షీణించింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ.. 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈక్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం ఉదయం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిణామాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులపై భారం పడుతుంది. ఇక్కడినుంచి నగదును డాలర్లలోకి మారిస్తే.. మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్లలోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే, దేశీయ ఐటీ, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com